KSR02B156 C

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఫిబ్రవరి 12, 2017

స్నేహ

E
ENTERED



పెళ్లిళ్లు ప్రేమలు

ప్రేమ ఎప్పుడు ఎలా పుడుతుందో ఎవరికీ తెలీదు. రెండు మనసుల అలజడిగా మొదలై....... రెండు హృదయాలని ఒక్కటి చేసే ప్రేమ యాత్రలో కొందరు సినీ తారలూ పయనించారు. సహనటులుగా మొదలైన ఆ పరిచయం... స్నేహితులుగా ఇష్ట సఖులుగా ఆ తర్వాత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఇటీవలే సమంత, నాగ చైతన్యల నిశ్చితార్థం జరిగింది. ఈ వేలంటైన్స్ డే ప్రత్యేకంగా వీరిద్దరిదే అనేంతగా వారి ప్రేమ కథ నడిచింది. వీరిదే కాదు మాది కూడా ప్రేమికుల దినోత్సవం అనే జంటలు బోలెడున్నాయి బాలీవుడ్‌లో... టాలీవుడ్‌లో. రాజశేఖర్-జీవిత, నాగార్జున-అమల, శ్రీకాంత్-ఊహ, మహేష్-నమ్రత, సూర్య-జ్యోతిక, హిట్ పెయిర్లుగా నిలిస్తే... బాలీవుడ్‌లో అమితాబ్- జయబచ్చన్, అజయ్ దేవ్‌గణ్-కాజోల్, అక్షయ్-ట్వింకిల్ ఖన్నాలది క్లాసిక్ స్టోరీస్. రితేష్-జెనీలియా, అభిషేక్-ఐష్, సైఫ్-కరీనా, కునాల్ కేమూ-సోహా అలీఖాన్‌లు మంచి జోడీలయ్యారు. ఈ సారి లవ్ బర్డ్స్ లిస్ట్‌లో కరణ్ సింగ్ గ్రోవర్-బిపాషా కూడా చేరిపోయారు. ఇంకా చాలామందే ఉన్నారు. మరి ఈ ప్రేమ పక్షులంతా వేలంటైన్స్ డేకి ఎక్కడికి ఎగిరిపోయి సెలబ్రేట్ చేసుకుంటారో చూడాలి. మ్యారేజ్ డేని మించిపోతుందేమో సంతోషం.

ప్రేమ జంటలు

సూర్య జ్యోతిక,

మహేష్-నమ్రత

రితేష్-జెనీలియా

శ్రీకాంత్-ఊహ

వరుణ్ సందేశ్- వితికా

ENTERED
KSR02B156

ప్రపంచంలోనే అతి క్లిష్టమైన క్రీడల్లో స్పార్టాథ్లాన్ ఒకటి. ఎత్తైన కొండ చరియలపై ప్రాణవాయువు కొరతను తట్టుకుంటూ ఏకధాటిగా 246 కి.మీ.ల పరుగు పందేన్ని ఎన్నో అడ్డంకుల్ని దాటుకుంటూ పూర్తి చేయాలి. ఈ లక్ష్యాన్ని చేరుకున్న తొలి భారతీయుడిగా కైరన్ డిసోజా రికార్డు సృష్టించాడు.

ఏకధాటిగా 240 కి.మీ.లు



నాగపూర్‌కు చెందిన కైరన్‌కు చిన్నతనం నుంచీ అథ్లెటిక్స్ అంటే ఇష్టం. ఖాళీ దొరికితే పరుగు తీసేవాడు. ప్రతి ఆటను ఇష్టంగా ఆడేవాడు. బెంగుళూరులోని కళాశాలలో చదువుకునేటప్పుడు 10కె రన్‌లో పాల్గొన్నాడు. అంతకు ముందు అంత దూరం వెళ్లింది లేదు. 10 కిలోమీటర్ల పరుగు తీయడం ఎంతో కష్టమనిపించింది. కష్టమైనా ముందుకు సాగాలనే లక్ష్యంతో స్నేహితులతోబాటు శిక్షణ తీసుకున్నాడు. ఆ సమయంలో జరుగుతున్న 12 కిలోమీటర్ల పరుగు పోటీల్లో పాల్గొన్నాడు. చివరికి చేరేసరికి శ్వాస సరిగా అందక ప్రాణం పోయినంత పనైంది. ఇది తన జీవితంలో చేదు అనుభవంగా మిగిలింది. ఒకసారి స్నేహితులతో కలిసి నాగపూర్ చూడటానికి వెళ్లాడు. అక్కడ జరిగే 10 కిలోమీటర్ల పరుగు పందెం గురించి తెలుసుకుని అందులో పాల్గొన్నాడు. ఆ అనుభవం తనకెంతో ప్రేరణ కలిగించింది. ఇక వెనుదిరిగి చూడదల్చుకోలేదు. మారథాన్‌ను చాలెంజ్‌గా తీసుకున్నాడు. ఒక మైలు ఎక్కువే ఉండాలని ప్రాక్టీస్ మొదలెట్టాడు. హాఫ్ మారథాన్ (21.1 కి.మీ.) ఫుల్ మారథాన్ (42.2కి.మీ.) అని రెండు రకాలున్నాయి. కైరన్ మొదటగా హాఫ్ మారథాన్‌పై దృష్టి కేంద్రీకరించాడు. 6 నెలల శిక్షణ అనంతరం పూర్తి స్థాయి హాఫ్ మారథాన్‌గా తయారయ్యాడు. అదే సమయంలో బెంగుళూరులో 100 కి.మీ. అల్ట్రా రేస్‌లు జరుగుతున్నాయి. తను ఎలాగైనా విజయం సాధించగలననే ధైర్యంతో పోటీల్లో పాల్గొన్నాడు. కానీ ఆ పోటీలు పూర్తయ్యేసరికి యువకుడిగా ఉన్న కైరన్ బాల్యంలోకి తొంగి చూడాల్సినంత పనైంది. 3 రోజులు ఒళ్ళు నొప్పులతో అడుగుతీసి అడుగు వేయడం కూడా కష్టతరమైంది. తను వేసే తప్పటడుగులను చూసి కైరన్ తండ్రి.. అల్ట్రా కోసం పడే పాట్లను చూసి ఫక్కున నవ్వుతూ ఆట పట్టించేవాడు. ఫుల్ మారథాన్ సాధన లేకుండా అల్ట్రా రేస్‌లో పాల్గొనటం ఎంత పొరపాటనే విషయం అప్పుడే అర్థమయ్యింది కైరన్‌కు.

స్పార్టాథ్లాన్ అంటే...

స్పార్టాథ్లాన్ రేస్ గ్రీస్‌లోనే జరుగుతాయి. క్రీస్తు పూర్వం 490లో గ్రీకులకు పర్షియన్లకు మారథాన్ యుద్ధం జరిగింది. యుద్ధ సమయంలో మిత్రులను కూడగట్టేందుకు ఫీడెప్పిడెస్ ఏథెన్స్ నుంచి స్పార్టాకు 240 కి.మీ.ల దూరం పరుగు తీశాడు. రోజున్నరలో అతడు అక్కడకు చేరుకున్నాడు. ఆ తర్వాత యుద్ధంలో గ్రీకుల విజయాన్ని చెప్పేందుకు యుద్ధ క్షేత్రం మారథాన్ నుంచి ఏథెన్స్ నగరానికి 40 కి.మీ. దూరం పరుగున వెళ్లి చెప్పాడు. వార్త చెబుతూనే గుండె ఆగిచనిపోయాడని హెరొడెటస్ రచనల్లో ఉంది. ఆయన పరుగుకు గుర్తుగా మారథాన్, స్పార్టాథ్లాన్ పందేలు వచ్చాయి. అయితే ఇంత దూరం సాధారణ మనిషి పరుగెత్తలేడని కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. రేస్‌లో మార్పులు చేశారు.

కఠోర సాధన

కైరన్ 2012లో అల్ట్రా రేస్ విజయం కోసం కఠోర సాధన చేశాడు. తన లక్ష్యం నెరవేర్చుకోడానికి ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి సమయాన్ని రన్నింగ్‌కే కేటాయించాడు. సాధన కోసం హిమాలయాల్లోని మనాలీ పర్వత ప్రాంతాన్ని ఎంచుకున్నాడు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకు సున్నా డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతల్లో అలుపెరగకుండా 2 గంటలు పరుగులు తీసేవాడు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకొని తనే స్వయంగా అల్పాహారం తయారు చేసుకొని తినేవాడు. కండరాలు, పిక్కలు గట్టిదనం కోసం మరో 2 గంటలు వ్యాయామాలు చేసి కొద్దిసేపు విరామం తీసుకొని భోజనం చేసేవాడు. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు పర్వతారోహణాన్ని ప్రారంభించేవాడు. చివరగా మరికొద్ది సేపు పరుగులు తీయడంతో రోజు ముగించేవాడు. ఇలా 6 నెలల కఠోర సాధన తర్వాత 100 కిలోమీటర్లు 10 గంటల్లో, 100 మైళ్లను 22 గంటల్లో చేరగల సామర్థ్యాన్ని సంపాదించి స్పార్టాథ్లాన్ రేస్‌కు అర్హత సాధించాడు. సాలోమాన్ భట్టీ లేక్ వద్ద 2015 అల్ట్రా 160 కిలోమీటర్ల రేస్‌ను 20 గంటల 32 నిమిషాలకు పూర్తి చేసిన మొదటి భారతీయుడిగా నిలిచాడు. 2016 ఫ్రాన్స్‌లో జరిగిన 101 కిలోమీటర్ల రేస్‌ను పూర్తి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో జరగబోయే రేసుల గురించి తెలుసుకుంటూ అక్కడకు కదలి పోతున్నాడు. తన కలలను సాకారం చేసుకోడానికి పరుగునే ప్రాణంగా పెట్టి ముందుకు సాగుతున్నాడు.. కైరన్.

\- కుమారి.ఎన్

ఇండెక్స్

పెళ్లిళ్లు ప్రేమలు

ప్రత్యేకం..................3
గ్రామం కనెక్టెడ్

స్టార్........4
మీ నాన్‌స్టాప్ 'నానీ'

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం..........10
పిచ్చాభిమానం

వినూత్నం............... 11
పచ్చని ఇల్లు

కవిత్వమ్...............14
స్పర్శాభిషేకం

తెలుసా..................15
రేడియో సంబరం

అట్టమీది కథ...6

నా కళ్లతో - 12
ఆండీస్ అంచుల్లో
ప్రేమ ప్రయాణం

కథ..... 16
గోడ మీది సీతాకోక చిలుక

సేవ 20
'మూగ' ప్రేమ

రుచి.......................21
క్యారెట్ పచ్చడి..

బాల నేస్తాలు..............23
సాహస బాలుడు సుమిత్

పద వికాసం.....
....24

స్వయం కృషితో

29 జనవరి ఆదివారం స్నేహలో స్వయం కృషితో ఏదైనా సాధించవచ్చు అన్న శర్వానంద్ స్టార్ గురించి తెలుసుకున్నాం. నవ్వుల్ పువ్వుల్ పేజీలో కిసుక్కు చిత్రం నవ్వులు పండించింది. అట్టమీది కథ నేటి ఆన్‌లైన్ మోసాలు, డిస్కౌంట్ల వెనుకున్న రహస్యాన్ని విపులంగా వివరించారు. మారు మూల గ్రంథాలయ గిరిజన టీ కొట్టు యజమాని అందరికీ స్ఫూర్తి కావాలి.

యస్. జగన్‌మోహన్ సోమల

డ్రైవర్ షామీర్ మమ్మీ

మత చాంధస ఆంక్షలు అత్యధికంగా వుండే పాకిస్తాన్‌లో షమీర్ అక్తర్ అనే మహిళ ఏ మాత్రం భయపడకుండా , ఆ కట్టుబాట్లను పటా పంచలు చేస్తూ కుటుంబ పోషణ కోసం ట్రక్కు డ్రైవరుగా నెగ్గుకు రావడం గొప్ప విషయం. ఆఫ్ఘన్‌లో తీవ్రమైన లింగవివక్షను ఉదహరిస్తూ అమ్మాయిలు అబ్బాయిలుగా రహస్య జీవితం ఎంత దుర్భరంగా వుంటుందో తెలియజేసిన కథనం మనస్సును కలచి వేసింది. అర్జెంటీనా దంపతులు 5 ఖండాల్లో 40 దేశాలను

చుట్టివేస్తూ ఆ దేశస్తుల ఇళ్లల్లోనే ఆప్తులుగా మారి, తమ పర్యాటక ఆ కాంక్షను తీర్చుకోవడం ఉత్సాహపరిచింది.

-టి.సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం

జీవిత పాట

పదకొండేళ్ల వయసులో కుటుంబ భారం మీదేసుకుని తల్లికి చేదోడుగా వుంటూ గిటార్, పియానో, హార్మోనియం, కీబోర్డు ప్లేయర్‌గా ఇళయరాజ ట్రూప్‌లో పనిచేసి అడుగడుగునా కష్టాలని దాటుకుంటూ సుప్రసిద్ధ కళాకారుడుగా ఎదిగిన రెహమాన్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం. ఈ కామర్స్ రాకతో వ్యాపార తీరుతెన్నుల్లో మార్పులేకాదు మోసాలు కూడా ఎక్కువైపోయాయి. ఆ విషయాలని కళ్లకి కట్టినట్టు చెప్పిన ఈ వారం అట్టమీది కథ, తాలిబన్లు వదిలెళ్లినా ఇంకా సమాజంలో పురుషాధిక్య పంజా కింద నలిగిపోతూనే వున్న అఫ్ఘన్ మహిళల జీవితాలని అద్దంపట్టిన తలకిందులు జీవితాలు అంశాలు ఆకట్టుకున్నాయి. ప్రపంచాన్ని ఇల్లుగా చేసుకొని, కారులో కాపురం ప్రయాణం సాగిస్తూ ఇప్పటికే 5 ఖండాలని దాటేస్తున్న అర్జెంటీనా జంటకి హ్యాట్స్ ఆఫ్. ఏ నెమలి అందం, పరాధీనం కథ, మారుమూల గ్రంథాలయం బాగున్నాయి.

- శారద, విజయవాడ

గెలాష్ అల్లిన పెయింటింగ్స్

జార్జియాకు చెందిన మోకో గెలాష్ విల్టీ కాకా శాటిన్ స్టిచ్ ఎంబ్రాయిడరీలు కళ్లు తిప్పుకోకుండా చేశాయి. ఒక్కో దారాన్ని అల్లుకుంటూ సన్నివేశాలుగా మలిచిన గెలాష్ అద్భుత కళకు హ్యాట్స్ ఆఫ్. ఎర్ర రాతి గుట్టలతో నిండిన ప్రాంతంలో 80 మీ.ఎత్తు నుంచి నాలుగు సార్లు ఎగసి పడుతున్న మిచెల్ నది జలపాతం చిత్రంలో జీవకళ ఉట్టిపడుతోంది. జపాన్ స్టార్ పుతిన్, అకౌంట్ కోసం, స్వయం కృషితో, గాడీ వాలీ అమ్మీ బాగున్నాయి. నవ్వుల్ పువ్వుల్, కిసుక్కు చిత్రం నవ్వు తెప్పించాయి.

- బాలు, పెదపట్నం

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4,
ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్ : snehaweekly.praja@gmail.com

గ్రామం కనెక్టెడ్

అదొక మారుమూల కుగ్రామం. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. సూర్యుడు ఉదయిస్తేనే పగలని, అస్తమిస్తేనే రాత్రి అని తెలుసు. నేడు ప్రపంచమంతా టెక్నాలజీ వైపు పరుగులు తీస్తుంటే ఆ గ్రామానికి మాత్రం నేటికీ బుడ్డి దీపాల వెలుగే ఆధారం. గ్రామంలో ఎటు చూసినా ముక్కు పగిలే దుర్వాసన, ప్రతి ఊరికి ఉండే కనీస వసతులు కూడా కరువై సతమతమవు తున్నారు అక్కడి ప్రజలు. ఇలాంటి గ్రామాలు నేడు ఎక్కడున్నాయబ్బా అనుకుంటున్నారా? కానీ వాస్తవం. అది ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరు పక్కనే ఉంది. ఆ ఊరిలో పుట్టిన ప్రఖర్ జన్మభూమి రుణం తీర్చుకునేందుకు నడుం బిగించి వారి జీవితాల్లో వెలుగును నింపుతున్నాడు.

ప్రఖర్ తల్లిదండ్రులది ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరు పక్కనున్న పల్లెటూరు. గ్రామంలో చదువుకునేందుకు పాఠశాల సరిగా లేనందున ప్రఖర్ పుట్టగానే కుటుంబమంతా కాన్పూరుకు వెళ్లి స్థిరపడ్డారు. ప్రతి వేసవి సెలవులు సొంతూరులో గడపడం ఆనవాయితీ వారికి. ప్రఖర్ చిన్నతనం నుండే గ్రామంలోని సమస్యలను గమనిస్తుండే వాడు. ప్రస్తుతం 30 ఏళ్లున్న ప్రఖర్ చిన్నతనంలో ఆ ఊరి పరిస్థితి ఎలా ఉందో నేటికీ అదే పరిస్థితిలో దర్శనమిచ్చేది. కరెంటుతోబాటు కనీస వసతులు కరువు. పారిశుధ్యం సంగతి ఇక చెప్పక్కర్లేదు. ఈ విషయం తన మనసును ఎంతగానో కలచి వేసింది. తన గ్రామం తీరు ఇలా ఉంటే తనతో బాటు చదివే చాలా మంది పట్నం పిల్లలకు ఇలాంటి గ్రామాలుంటాయా అనే విషయమే తెలీదు. కనీసం తాము చదువుతున్న విద్యతో గ్రామాల దుస్థితి మార్చగలమనే స్పృహ అస్సలు లేదు. ఈ రెండింటినీ ముడేసి అటు ఊరి సమస్యను ఇటు యువత నిర్లిప్తతను తేల్చిపడేయాలని నిర్ణయించుకున్నాడు. తన కాలేజీలో ఓ వేదిక ఏర్పాటు చేసి తన మిత్రులను, మిగతా విద్యార్థులను తన ఊరితో పాటు మిగతా గ్రామాలకు సందర్శనకు తీసుకెళ్లేవాడు. అక్కడి పరిస్థితులను చూసిన యువత కదలి పోయేవారు. ఉద్యోగాలు వచ్చే లోపు ఈ గ్రామాలకు తమ మేధ ఎలా ఉపయోగించాలో చర్చించి చిన్న చిన్న ప్రాజెక్టులు రూపొందించేవారు. ఆంట్రప్రెన్యూర్‌లా స్థిరపడాలనుకున్న వారు సామాజిక సమస్యల పరిష్కారాల పైనే దృష్టి పెట్టేవారు. అలా తన గ్రామంలో విద్యుత్ వెలుగులే కాదు చదువు సంధ్యలు కూడా విరబూసాయి. ప్రఖర్ ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ చేశాడు. ఆ కాలేజీలో 2500 మంది విద్యార్థులుండగా వారిలో కేవలం 25 మందికి మాత్రమే ఇంజినీరింగ్ ఎందుకు చేస్తున్నారనే అవగాహన ఉన్నట్లు గుర్తించాడు. యువత తలుచుకుంటే ఏ పనైనా పట్టుదలతో సాధించగలదనే నమ్మకమున్నవాడు ప్రఖర్. ఆ నమ్మకంతోనే యువత అందరినీ ఒక కూటమి చేసి 'యూత్ అలయెన్స్'ను స్థాపించాడు. మొదటగా మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత, నీటి పొదుపు వంటి కార్యక్రమాలు చేపట్టారు. 2009లో 'జాగో రే' ప్రచారానికి తను విద్యనభ్యసించిన ఘజియాబాద్‌ను ఎంచుకున్నాడు. ముందుగా యువతలో మార్పు తేవాలనే లక్ష్యంతో ఎన్నికల ఓటరు గుర్తింపు కార్డుకోసం ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రచారం చేశాడు. వారందరికీ పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో ఉన్న తేడాలను వివరించాడు. అదే సమయంలో 'టీచ్ ఫర్ ఇండియా'లో టీచర్‌గా అవకాశం రావడంతో క్షణం ఆలస్యం చేయకుండా అందులో టీచర్‌గా తన సేవలందించాడు. ఉపాధ్యాయునిగా ఆ ప్రాంతంలోని సామాజిక, ఆర్థిక సమస్యలను సునాయాసంగా అవగాహన చేసుకు న్నాడు. ముందుగా విద్యావ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని నిర్ణయించుకున్నాడు. ఈ కార్యక్రమంలో తనతో బాటు యువతను భాగస్వాములను చేశాడు. పాఠశాలలోని తరగతి గదిలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. 'టీచ్ ఫర్ ఇండియా'లో పనిచేసిన రెండేళ్ల కాలంలో తన శక్తి సామర్థ్యాలను గుర్తించగలిగానని, ముందుగా మనలో మార్పు తెచ్చుకున్న తర్వాతనే ఇతరులలో మార్పు తీసుకురాగలమని అంటున్నాడు ప్రఖర్.

ఇతను గ్రామ్యమంథన్, ఓనస్ అనే రెండు ప్రధాన పథకాలను చేపట్టాడు. గ్రామ్యమంథన్ ఐదేళ్ల క్రితం స్థాపించాడు. దీని ద్వారా 9 రోజుల పాటు గ్రామాలకు వెళ్లి గృహిణులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కేటాయిస్తారు. ఓనస్ మాత్రం యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి కృషి చేయడమే దీని లక్ష్యం. అవేగాక ఆలోచనా రూపకల్పన, వనరుల సమీకరణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై అనేక కార్యక్రమాలు చేశారు. ప్రఖర్‌తో కలిసి 350 మంది పనిచేస్తున్నారు. వారిలో 35 మంది వివిధ సంస్థలకి చెందిన ప్రతినిధులున్నారు. 80 మంది సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఇంకొందరు విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. వీరిలో ధనవంతుల పిల్లలు కూడా ఉన్నారు. ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు తెచ్చేందుకు కొంత సమయం పట్టిందని, నిధులు సమకూర్చుకోవడంలో కొంత ఇబ్బందులను ఎదుర్కొన్నామంటున్నాడు ప్రఖర్. మూడేళ్ల తరువాత యూత్ అలయెన్సు బాధ్యత లను వేరే వారికి అప్పగించి, తను ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయాలనే లక్ష్యంతో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ' అనే స్కూలును స్థాపించి యువతకు శిక్షణ ఇస్తానంటున్నాడు ప్రఖర్.

– ఇహశ్రీ

మీ నాన్‌స్టాప్ 'నానీ'

హాయ్ ఫ్రెండ్స్.. నేనే నాన్‌స్టాప్ నానీని అంటూ ముందుగా ప్రేక్షకులకు ఎఫ్.ఎమ్.లో తన స్వరాన్ని పరిచయం చేశాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టి తెలుగు, తమిళ చిత్ర రంగాల్లో ఎలాంటి పాత్రనైనా సహజసిద్ధంగా చేస్తూ సహజ నటుడిగా మారాడు. ప్రేక్షకుల చేత భలేభలే మగాడివోయ్ అనిపించుకున్నాడు.



నానీ హైదరాబాద్‌లో పుట్టాడు. నాన్న రాంబాబు, అమ్మ విజయలక్ష్మి, అక్క దీప్తి. నానీ అసలు పేరు నవీన్ బాబు గంటా.

◆తన స్నేహితురాలైన అంజనా యలవర్తిని వివాహమాడాడు. ఆడంబరాలు ఇష్టం లేని నానీ తన వివాహాన్ని వైజాగ్‌లో సింపుల్‌గా చేసుకున్నాడు.

◆విద్యాభ్యాసం అంతా హైదరాబాద్‌లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యను సెయింట్ ఆల్ఫోన్సె హైస్కూల్, ఇంటర్మీడియెట్ యస్.ఆర్.నగర్‌లోని నారాయణ జూనియర్ కాలేజీ, గ్రాడ్యుయేషన్ వెస్లీ కాలేజీలో పూర్తి చేశాడు.

◆హైదరాబాద్‌లోని వరల్డ్ స్పేస్ శాటిలైట్‌లో 'నాన్ స్టాప్ నానీ' ప్రోగ్రామ్‌కు రేడియో జాకీగా ఏడాది పాటు పనిచేశాడు.

◆తెలుగులోనే కాకుండా తమిళంలోనూ కొన్ని సినిమాల్లో నటించాడు.

◆శ్రీను వైట్ల, బాపు దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గానూ చేశాడు.

◆తెలుగులో 'అష్టా-చెమ్మా' చిత్రంతో అరంగేట్రం చేశాడు. తమిళంలో 'వెప్పం' చిత్రం మొదటిది.

◆నందినీ రెడ్డి దర్శకత్వంలో విడుదలైన రొమ్యాంటిక్ చిత్రం 'అలా మొదలైంది'లో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలిచాడు. అందులోని ఎక్కువ సన్నివేశాలు నానీ, నందినీ రెడ్డి జీవితం నుండి ప్రేరణ పొందినవే.

◆నానీ 'డీ ఫర్ దుప్పటి' అనే చిత్రానికి నిర్మాతగా చేస్తూ తన వాయిస్‌ను కూడా అందించాడు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది.

◆తన మొదటి సినిమా 'అష్టా-చెమ్మా' దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణ డైరెక్షన్‌లోనే 2016 జూన్‌లో విడుదలైన 'జెంటిల్‌మెన్' చిత్రంలోనూ తిరిగి నటించే అవకాశం వచ్చింది.

◆'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమా షూటింగ్ కోసం హిమాలయాల్లోని గోక్యోలో 40 రోజులు ఉండాల్సి వచ్చింది. అక్కడ గడిపినంత కష్టంగా జీవితంలో ఎప్పుడూ గడపలేదంటున్నాడు నానీ.

◆ఆ ప్రాంతం సముద్రమట్టం కంటే 4750 మీటర్ల ఎత్తులో ఉంది. అక్కడ ఆక్సిజన్ స్థాయి చాలా తక్కువగా ఉన్నందున ఒక మనిషికి సరిపడా ఆక్సిజన్ కోసం గంటకు 70 డాలర్లు కట్టేవారు. ఆ ప్రదేశంలో విద్యుత్ సరఫరా లేనందున పూర్తిగా సోలార్ పవర్ మీదే ఆధారపడ్డారట.

◆నానీకి 'గ్లాడియేటర్' వంటి చిత్రాలు చాలా ఇష్టం.

◆తన సినిమాలకు విమర్శకురాలు తన అక్కేనట. తను నటించిన ప్రతి సినిమా గురించి విమర్శించే ఆమె 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమా చూసి ఎంతగానో మెచ్చుకుంది. ఆ క్షణాన నానీ ఆనందానికి అవధుల్లేవు.

◆'భలే భలే మగాడివోయ్' చిత్రంలో క్యారెక్టర్ తన నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉంటుందట. ఏదైనా విషయాన్ని త్వరగానే మరచిపోయే లక్షణం తనకు ఉందట.

◆ప్రతి నటుడికీ హిట్ ఫ్లాప్ అనేది సహజం. ఫ్లాప్ అయినప్పుడు నిరుత్సాహపడకుండా మన నుంచి ప్రేక్షకులు ఇంకా వినోదాన్ని ఆశిస్తున్నారని అర్థం చేసుకోవాలంటాడు నానీ.

◆2012 కెరీర్‌ను మలుపు తిప్పింది. రాజమౌళి 'ఈగ', గౌతమ్ మీనన్ 'ఎటో వెళ్ళిపోయింది మనసు' విజయవంతం కావడమే కాకుండా తనకు మంచి పేరును కూడా తెచ్చిపెట్టాయి. తను ఇష్టపడిన అమ్మాయిని భార్యగా చేసుకుంది కూడా అదే ఏడాది.

◆గతంలో 'ఈగ' ప్రస్తుతం 'నేను లోకల్' యూఎస్‌లో భారీ కలెక్షన్లను వసూలు చేస్తోంది.

◆నానీ 2011లో వెప్పం చిత్రానికి ఉత్తమ తొలి యాక్టర్‌గా విజయ్ అవార్డు, 'ఈగ' చిత్రానికి ఉత్తమ కథానాయకునిగా టొరొంటో ఆఫ్టర్ డార్క్ అవార్డు, 2015 'భలే భలే మగాడివోయ్' చిత్రానికి సౌత్‌లో బెస్ట్ యాక్టర్‌గా ఫిలింఫేర్ క్రిటిక్స్ అవార్డులను అందుకున్నాడు.

◆నానీ తెలుగులో రైడ్, స్నేహితుడా, భీమిలి కబడ్డీ జట్టు, పిల్ల జమీందారు, పైసా, జెండాపై కపిరాజు, దొంగాట, కృష్ణగాడి వీర ప్రేమగాథ, జో అచ్యుతానంద, మజ్ను చిత్రాలలో నటించాడు. తమిళంలో నీతనై ఎన్ పోన్‌వశాంతమ్, నాన్ ఈ, ఆహ కళ్యాణం, నిమిరుందు నిల్, పాలాండు వాజ్హ చిత్రాలలో నటించాడు.

◆దిల్‌రాజ్ ప్రొడక్షన్‌లో వచ్చిన 'నేను లోకల్' చిత్రం ఫిబ్రవరి 3న విడుదలైంది. ఇందులో ప్రసన్న కుమార్ రాసిన డైలాగ్స్ హైలెట్ అయ్యాయి.

◆ప్రస్తుతం డివివి దానయ్య తీస్తున్న చిత్రంలో నటిస్తున్నాడు.

✦

నవ్వుల్ - పువ్వుల్

అయోమయం

డాక్టర్ : ఇప్పుడు మీ తలనొప్పి ఎలా వుంది??

పేషెంట్ : ఆవిడ బాగానే వుంది సార్...!!

నా పరిస్థితే అయోమయంగా వుంది.

ప్రయోగం

చందు : ఈ రోజు మా ఇంటికి కొత్త కుక్కను తీసుకొచ్చాను ఒకసారి వచ్చి చూడొచ్చుగా...?

శ్రీను : ఆ కుక్క కరుస్తుందా....??

చందు : అది తెలుసుకుందామనే మిమ్మల్ని రమ్మంటున్నా..

శ్రీను : ఆ...!!!

ఫ్యామిలీ సర్కస్

భార్య : అయ్యో ఈ సారి కూడా కారు తాళాలు మర్చిపోయారా.....

భర్త : అది నీ జీన్స్‌లోనే వుండుంటుంది.

భర్త : మధ్యలో నా ఫ్యామిలీ నెందుకు లాగుతారు.

సినిమా హాల్‌లో

సంతోష్ : ఏంట్రా నువ్వుకూడా సినిమాకే వచ్చావా...??

వెంకట్ : కాదు పాప్‌కార్న్ అమ్ముకోడానికొచ్చా..!! (కోపంగా)

నాకు నచ్చిన కార్టూన్

ఇల్లస్ట్రేటర్- స్టీవ్ కట్స్ (క్రెడిట్స్)

సేకరణ - ఆర్.లక్ష్మణరావు, విజయనగరం

కానుక

అప్పారావు : నీ భార్య తన బర్త్‌డే గిఫ్ట్‌గా కార్ కొనిమ్మంటే... నువ్వు ఏకంగా డైమండ్ కొనిచ్చావంటే నీకు ఆమె అంటే ఎంత ప్రేమో అర్థమౌతోంది....

సుబ్బారావు : అంతలేదులే....నకిలీ డైమండ్‌ని తేగలను కానీ నకిలీ కార్‌ని తేలేనుగా.

పిల్ల సామెత

టీచర్ : నారు పోసిన వాడే నీరు పోస్తాడు. ఇలాంటి సామెత ఇంకొకటి చెప్పు చింటూ...

చింటు : పాఠం చెప్పిన వాళ్లే పరీక్షలు రాస్తారు.

కిసుక్కు చిత్రం



ప్రేమించి పెళ్లిచేసుకోవడమే కాదు. పెళ్లి చేసుకుని కూడా ప్రేమించొచ్చు. మరీ మాట్లాడితే ప్రేమికుల రోజును ముందు సెలబ్రేట్ చేసుకోవాల్సిందీ దంపతులే. ఇంకా చెప్పాల్సి వస్తే పెళ్లి రోజున ముందు ఎక్స్‌ప్రెస్ చేసుకోవాల్సిందీ ప్రేమికుల్లానే. ప్రేమ పెళ్లిళ్లు ఎంత తీవ్రమో పెళ్లి ప్రేమలు అంత పరిపూర్ణం. మాటల్లోనే కాక బతుకులోను నిండుగా కలసి జీవించే, తోడుగా పయనించే కలకాలం ప్రేమ కథ ఇది. ప్రేమికులకు పెళ్లి లక్ష్యమైతే... దంపతులకు ప్రేమ గమ్యమవ్వాలి. ఈ పెళ్లి ప్రేమ కథ గురించే ఈ వారం అట్టమీది కథ.

- ప్రవీణ్ వెలువోలు
9959046997

పెళ్లిళ్లు ప్రేమలు

ప్రేమలు, పెళ్లిళ్లు కామన్ అయిపోయాయి. మరి ఈ పెళ్లిళ్ల ప్రేమలేంటి కొత్తగా అంటే. ఇదేం కొత్తకాదులెండి. ఆపాత మధురమైన ప్రేమేలెండి అని భార్యాభర్తలంటారు. పెళ్లయ్యాక వారి మధ్య ఉధృతమయ్యే ప్రేమ కథ ఇది మరి. ప్రేమికులు అనగానే సాధారణంగా పెళ్ళికాని స్త్రీ, పురుషులే గుర్తుకువస్తారు. ప్రేమ కథలంటే పెళ్లికాని యువతీ యువకులవేనా. సినిమాల్లో, నవలల్లో, బ్లాగ్‌ల్లో, వ్లాగ్‌ల్లో, సామాజిక మాధ్యమాల్లో వరదలెత్తే కథలన్నీ అన్‌మ్యారిడ్‌వేనా. పెళ్లిలో ప్రేమ, పెళ్లి తర్వాత ప్రేమకు స్టోరీలైన్ లేదా. స్క్రిప్ట్ నిండా 100 పర్సంట్ ప్రేమను నింపేసేది దంపతుల లవ్‌స్టోరీ కాలేదా. వివాహ బంధంతో ముడిపడిన దంపతులు ప్రేమించుకోరేమో లేక ప్రేమించుకోకూడదేమో అనేంతగా ప్రేమికులు అనే పదం కుంచించుకుపోయింది. పెళ్ళంటే సామాజికంగా ఆడామగ కలిసి జీవించడం. శారీరకంగా, మానసికంగా ఒకరికి ఒకరు మరణం వరకూ తోడుగా ఉంటామని ప్రమాణం చేసుకోవడం. ఆ ప్రమాణాన్ని తుచా తప్పకుండా పాటించడం. అసలీ ప్రమాణాలు పెళ్లి మంత్రాల్లో అర్థం కాకున్నా బాగా కనెక్ట్ అయిపోయేవారుంటారు. ఇది ప్రేమే కదా. సో... ఒప్పుకుందాం పెళ్లి ప్రేమ ఉందని. మరి ఇక్కడా ఎడబాట్లు, తడబాట్లుంటాయి. కలసి బతకడానికి లైసెన్స్ ఉన్నా ఒక్కోసారి జీవితం ఎటెళ్తోందో... వారి బంధం ఏమిటనే సెన్స్ తెలీని పరిస్థితులుంటాయి. డౌట్లు, ఫైట్లు ఇక్కడా కామనే. పెళ్లికాని ప్రేమికులకు అదే పెద్ద టార్గెట్. సాధారణంగా మన ప్రేమ కథల క్లైమ్యాక్సంతా పెళ్లి చుట్టుతానే తిరుగుతుంది. సక్సెస్ అయ్యి శుభం కార్డు వేయించుకుంటుంది. అయితే అసలు స్టోరీ అక్కడ నుంచే మొదలవుతుంది. అరేంజ్‌డ్ అయినా లవ్ మ్యారేజ్ అయినా పెళ్లి తర్వాత అనేక మలుపులుంటాయి జంట జీవితాల్లో. కన్నవారు, కనేవారు... దగ్గర నుంచి వ్యక్తిగత అభిరుచులు, సంఘం గీతలు వంటివన్నీ ప్రభావాన్ని చూపిస్తాయి. వెంటవెంటనే మారిపోతుండే లక్ష్యాలు, బాధ్యతలు బేజారెత్తిస్తుంటాయి. జీవిత భాగస్వామిని పట్టించుకునే తీరిక దొరకదు. అందుకేనేమో ప్రేమ ఉన్నా మనసు పెట్టలేరు. ఫీలింగ్ ఉన్నా ఎక్స్‌ప్రెస్ చేయలేరు. ప్రేమికుల రోజు కాదు కదా పెళ్లి రోజూ మిస్సయ్యిపోతుంటుంది. 'లవ్ ఫరెవర్', 'ఎవర్‌లాస్టింగ్ లవ్' అని ఎవరన్నా అంటే, ఎక్కడన్నా వింటే వాటిని పాతిక పదిసార్లు మననం చేసుకోవాలి దంపతులు. ప్రతి రోజు ప్రేమ పండుగ రోజు కావాలంటూ మనసులతో మాట్లాడుకోవాలి. అప్పుడే పెళ్లి ప్రేమలు బలహీనపడవు. నాతోనే జీవితాంతం ఉంటారు కదా అనే భావం అదనపు బలమవ్వాలి కానీ బలహీనత కాకూడదు. నాతో జీవితాంతం ప్రేమలో ఉండేవారని మార్చుకోవాలి కానీ నిర్లక్ష్యం కాకూడదు. ఏడేళ్ల ఇచ్‌లు, ఫ్రెష్‌నెస్ విష్‌ల మాట అస్సలు వినబడనంత బిగ్గరగా తమ మధ్య ప్రేమను ప్రకటిస్తుండాలి.

పెళ్లి బంధమంటే భౌతికమైంది కాదు. ఇరువురూ భౌతికంగా కలిసి ఉన్నా మానసికంగా విడిపోతే..! ఎప్పుడైతే మానసికంగా దూరమవుతారో వారిద్దరి మధ్య ఉన్న సంబంధం సామాజికంగా బయటకు కనిపిస్తుంది తప్ప వ్యక్తిగతంగా చిమ్మచీకటిలో కూరుకుపోయినట్లే. అయితే ప్రేమలో ఉన్న శక్తి ఎలాంటిదంటే శారీరకంగా దగ్గర లేకపోయినా మానసికంగా తోడును అనుభవించడం. ప్రస్తుత సమాజంలో ఉద్యోగరీత్యా కావచ్చు లేక మరే ఇతర కారణాల వలనైనా కావచ్చు కొందరు దంపతులు వేరుగా జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా ఒక బంధం సాక్షిగా ఇద్దరి మధ్యా సంబంధం కొనసాగుతూ, ఒకరినొకరు అభిమానించుకుంటూ ఉంటే దానికి కారణం ప్రేమ అనే చెప్పాలి.

మూడో వ్యక్తి జోక్యం

వివాహానికి ముందు పెళ్ళి కొడుకుగా, పెళ్ళి కూతురిగా ఎన్నో ఊసులాడుకున్న జంట వివాహం జరిగిన కొన్ని నెలలకే చిరాకులు, చీత్కారాలతో కాలం గడుపుతున్నారని కొన్ని సర్వేలు రూఢీ చేస్తున్నాయి. దానికి కారణాలు అనేకం ఉండవచ్చు. అయితే ముఖ్యంగా గుర్తించిన కారణం మాత్రం దంపతుల మధ్యలో మూడో వ్యక్తి జోక్యం చేసుకోవడం. అంటే దంపతులు ఏదైనా విషయంపై చర్చించుకునే సమయంలో గానీ, కుటుంబం, పిల్లల గురించి నిర్ణయాలు తీసుకునే సమయంలో గానీ మరో వ్యక్తి జోక్యం చాలా మంది దంపతులకు ఇష్టం ఉండదు. ఇలాంటి సమయంలో ఒకరిపై ఒకరు కోపాన్ని ప్రదర్శించుకుంటారు. కొంత సమయం తర్వాత పరిస్థితి చక్కబడినా మనసులో కలత మాత్రం తగ్గదు. ఇలాంటి సందర్భాల్లో దంపతులిద్దరూ సహనంతో మెలిగినట్లయితే చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. అలా కాదని పదేపదే జరిగిపోయిన విషయాన్ని నెమరేసుకుంటే వ్యథ తప్ప సంతోషానికి తావు ఉండదు. అలాంటప్పుడే భార్యాభర్తలు ఇద్దరూ ఒకరిని ఒకరు సపోర్ట్ చేసుకోవాలి. జరిగిన తప్పును శాంతంగా పరిష్కరించుకోవాలి. మూడో వ్యక్తి జోక్యానికి కారణం ఏమై ఉంటుందో తర్కించుకోవాలి. అది సమంజసమా కాదా చర్చించుకోవాలి. ఎందుకంటే ప్రేమలో ఎదుటివారి తప్పును వేలెత్తి చూపించడం కన్నా ఆ పొరపాటు ఎందుకు జరిగిందో తెలుసుకునే సహనం ఉంటుంది. అది లేనప్పుడు సదరు పరిస్థితిలో ఇద్దరిలోనూ ద్వేషం వేళ్లూనుకుంటుంది.

అప్పుడు... ఇప్పుడు...

ప్రేమ వివాహం కావచ్చు, పెద్దలు కుదిర్చిన వివాహం కావచ్చు దాంపత్య బంధంలో 'అప్పుడు... ఇప్పుడు...' అనే మాటలు చాలా సందర్భాల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఒక జంట పరిచయం అయిన, అవుతున్న ప్రారంభ దశలో ఒకరిని ఒకరు ఆకట్టుకోవడానికి వివిధ ప్రయత్నాలు చేస్తారు. హెయిర్ స్టైల్ నుండి ధరించే బట్టలు, చెప్పులు ఇతరత్రా అన్నీ ఆకట్టుకోవడంలో భాగమే అవుతాయి. కనిపించే రూపం ఒక్కటే కాదు మాట్లాడే మాట కూడా ఎదుటివారి ఇష్ట ప్రకారమే ఉండాలని నానా ప్రయత్నాలు చేస్తారు. ఆ సమయంలో వివిధ విషయాల్లో త్యాగం చేయడానికి సిద్ధపడటమే కాక ఆ త్యాగం ఎదుటివారికి అర్థమవ్వాలని కూడా చాలా మంది ప్రయత్నిస్తారు. ఆ త్యాగానికి ప్రేమ అనే ట్యాగ్ తగిలించి తమలో తామే మురిసిపోతారు. ఆ ప్రేమ ఎదుటివారికి అర్థం కావాలని తాపత్రయ పడతారు. కానీ వివాహం జరిగిన కొన్నాళ్ళకి చాలా జంటల్లో ఆ వాతావరణం కనిపించదు. త్యాగం చేయాలంటే ప్రాణం పోయినట్లు అనుకుంటారు. పర్సనల్ స్పేస్ అంటూ మనసు సలిపేస్తుంటుంది. పుట్టినప్పటి నుండి దేహంలో భాగమైన అవయవాన్ని తొలిగిస్తున్నట్లు భాగస్వామిపై విరుచుకుపడతారు. ఆ సమయంలోనే 'అప్పుడు అలా అన్నావు, అలా చేశావు... ఇప్పుడేమో ఇలా చేస్తున్నావు...' అంటూ నిందించడం మొదలవుతుంది. అటువంటి చిరాకు చివరకు బంధాన్ని తెంచుకునే స్థాయికి వెళ్ళే

ప్రేమలో పారదర్శకత



ప్రేమ ప్రదర్శించినప్పుడే దాని తీవ్రత ప్రేమను పొందే వారికి అర్థమవుతుంది. అయితే ప్రేమ కేవలం భౌతికమైన వస్తువు కాదు. ఒకవేళ మానవ సంబంధాలన్నీ భౌతికపరమైన వాటితో ముడిపడి ఉంటే ప్రేమ అనే పదం అర్థానికే కాదు అనుభూతికి కూడా నోచుకోదు. మనస్సులోనే ఉంచుకుని అనుభూతి చెందితే ఎదుటి వారికి అర్థం కావడానికి ప్రేమంటే వస్తువు కాదు ప్రేమంటే ఆలోచన. ఏ ఇద్దరు వ్యక్తులూ ఒకే విధంగా ఆలోచించకపోవచ్చు. మరి ఒకరి మనస్సులోని మాట నిజాయితీగా బయటకు వచ్చిందా, లేదా అనేది రెండవ వ్యక్తికి ఎలా తెలుస్తుంది? అందుకే సాధారణంగా ప్రేమ బంధంలోనూ అపోహలు, అనుమానాలు, అపార్థాలు ఉంటాయి. అయితే ఇవి బంధాన్ని బలి తీసుకునే స్థాయికి వెళ్ళినప్పుడు వారిరువురి మధ్య సాన్నిహిత్యం లోపించిందని తెలుస్తుంది. సాన్నిహిత్యం లోపిస్తే ప్రేమ బ్రతికే ఉంటుందా అనేది కూడా సంశయాత్మకమే. ఎందుకంటే ప్రేమ కేవలం అనుభూతితోనే ఆగిపోదు. ఒక స్థాయిలో దానికి భౌతికమైన అనుభవం ఆవశ్యకమవుతుంది. ఎదుటి వ్యక్తికి ప్రేమిస్తున్నామనే సంకేతం తెలిస్తే తప్ప ప్రేమ అర్థం కాదు. అంటే ప్రేమలో సాన్నిహిత్యం ఎంత ముఖ్యమో సాన్నిహిత్యాన్ని తెలిపే సంకేతాలు కూడా అంతే ముఖ్యం. అయితే సంకేతాలు అపార్థాలకు ఆజ్యం పోయకుండా పరిస్థితులను అర్థం చేసుకునే విధంగా మలుచుకోగలిగితే ఆలుమగల మధ్య ప్రేమ బంధం కొత్త చిగురు వేస్తుంది.



సందర్భాలు కూడా లేకపోలేదు. అందుకే ప్రేమించే వ్యక్తి కోరుకునే విధంగా వ్యక్తిత్వాన్ని మార్చుకోవడం కన్నా నిజమైన వ్యక్తిత్వాన్ని ప్రేమించే వ్యక్తికి ప్రేమని వ్యక్తీకరించడమే మేలు. ఒకవేళ ప్రేమించే వ్యక్తి గురించి చేసే త్యాగంలో ఆనందం అనుభవించ గల్గినప్పుడు ఆకట్టుకోవడంలో భాగంగా కొన్ని అంశాలను అలవాటుగా మార్చుకోవడం సబబు.

పరిస్థితుల్లో మార్పు

జీవితంలో అన్ని రోజులూ ఒకేలా ఉండవు అని అందరికీ తెలిసిన విషయమే. అయితే కొందరు పరిస్థితుల్ని అవగాహన చేసుకుని అర్థం చేసుకుంటే మరికొందరు మానసిక పరిపక్వత లోపించి లేదా అహంభావాన్ని విడవలేక సమస్యలను తెచ్చిపెట్టుకుంటారు. దంపతుల మధ్యలో ఎదురయ్యే సమస్యలు అనేకం ఉండవచ్చు. వాటిలో ముఖ్యమైనవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతి పరమైనవి. విభిన్న వాతావరణంలో పెరిగిన ఇద్దరు వ్యక్తులు ఒకరిని ఒకరు అర్థం చేసుకోడానికి కొంత సమయం పడుతుంది. అయితే ఈలోపే ఇరువురి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరే అవకాశాలు లేకపోలేదు. అందుకే వివాహ బంధంలో... భాగస్వామి పెరిగిన పరిస్థితుల్ని అవగాహన చేసుకుంటూ, వ్యత్యాసం దొర్లిన అంశంలో అర్థం చేసుకుంటూ, సమస్యాత్మక సందర్భాల్లో పరిస్థితుల్ని విశ్లేషించుకుంటూ జీవితాన్ని నడపగలగాలి. ముందుగా చెప్పుకున్నట్లు భౌతికమైన అంశాలు జీవనశైలిలో చాలా మార్పులకు కారణమవుతాయి.



అయితే భౌతికాంశాల్లో మార్పులు అనివార్యం. ఉదాహరణకు ఒక కుటుంబ ఆర్థిక స్థితి ఒకప్పుడు ఉన్నతంగా ఉండి కొన్నాళ్ళకు దిగజారవచ్చు. అలాగే ఆర్థికంగా నిలదొక్కు కోలేని వ్యక్తి కొన్నాళ్ళకు స్థిరత్వాన్ని పొందుకో వచ్చు. అదేవిధంగా వ్యక్తిత్వంలోనూ మార్పులు ఉంటాయి. ఒక వ్యక్తి మానసిక స్థితి సమాజంలో అన్ని కోణాలనూ అర్థం చేసుకోలేని స్థాయి నుండి పరిపక్వత దిశగా ఎదగవచ్చు. ఏదేమైనా ఇలాంటి మార్పులకు లోనయ్యే భౌతిక, మానసిక, సామాజిక అంశాల విషయంలో ఒక వ్యక్తిని వేలెత్తి చూపించడం కంటే పరిస్థితుల్ని వివరించి, చైతన్యవంతుల్ని చేయడం ఉత్తమం. అప్పుడు ఇద్దరి మధ్య అరమరికలు తగ్గుతాయి.

పొరపాట్లు, తప్పులు

ప్రపంచంలో ఏ ఇద్దరి వ్యక్తుల ఆలోచనలు కలకాలం ఒకే విధంగా ఉండకపోవచ్చు. కారణం వారివారి పెరుగుదల, సామాజిక పరిస్థితులు, ఇతరత్రా. అలాంటిది ఇద్దరు విభిన్న వ్యక్తిత్వాలు గల ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించేటప్పుడు సాధారణంగా కొన్ని పొరపాట్లు జరగడం సహజం. అయితే దాన్నే సాకుగా చూపించి ఎదుటి వారిని నిందించడం ద్వారా భార్యాభర్తల సంబంధం ఆరోగ్యంగా వృద్ధి చెందలేదు. అనుకోకుండా చేసేది పొరపాటు అయితే ఉద్దేశపూర్వకంగా చేయడాన్ని తప్పుగా పరిగణిస్తాము. పొరపాట్లను తప్పుగా పరిగణించి నిందించడం సమంజసం కాదు. కనుక సందర్భాన్ని బట్టి భాగస్వామిని అర్థం చేసుకుంటూ సమస్య పెరిగే వరకూ లాగకుండా ఉంటే చాలా వరకు సమస్యలు దూరమవుతాయి.

భావప్రకటన ఉండాలి

దంపతుల మధ్య ముఖ్యంగా ఉండాల్సింది భావ ప్రకటన. ఎవరి మనసులో ఎలాంటి ఆలోచన

వ్యక్తిత్వం ముఖ్యం

అసలైన ప్రేమ పెళ్ళైన తర్వాతే మొదలవుతుంది. ఎందుకంటే వివాహబంధంలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ జీవిస్తారు. ప్రేమంటే వ్యామోహం, శారీరక సంబంధం కాదు. ప్రేమంటే ఆప్యాయత, అనురాగం, కరుణ కలగలిసి ఉండేది. అది జీవితాంతం ఉండాలి. టీనేజ్‌లో కలిగే ప్రేమ కేవలం వ్యామోహం, మోజు. అది అవసరాలు, వ్యామోహం తీరిన తర్వాత ఉండదు. అప్పుడు ఇద్దరి మధ్య చాలా దూరం పెరుగుతుంది. అదే దంపతుల మధ్యలో అలాంటి అవకాశం ఉండదు. ఇరువురి మధ్య త్యాగం, సర్దుకుపోయే తత్త్వం ఉంటాయి. అలాంటి ప్రేమ రోజురోజుకూ పరిపక్వత చెందుతుంది. ఇక వన్‌సైడ్ ప్రేమ పేరుతో .. ప్రేమించడం లేదనే సాకు చూపించి, వేదన చెందినవారు ఆత్మహత్యలు చేసుకోవడం, కక్ష్య పెంచుకుని హత్యలు, మానభంగాలు చేయడం అమానుషమైన చర్య. ఎదుటివారితో కూడా ముడిపడి ఉండేదే ప్రేమ. ప్రేమంటే మనసును అర్థం చేసుకుని ఒకరిలో ఒకరు ఏకీకృతం కావడం. ప్రేమలో మోసం ఉండదు. ప్రేమకు తేదీ అంటూ ఉండదు. అది నిత్యం మనలో ఉండాలి. దంపతులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలి, అర్థం చేసుకుని సర్దుకుపోయే గుణం ఉండాలి. ఒకరికి ఒకరు ఇచ్చుకునే బహుమతులు, గ్రీటింగ్‌లు, సర్‌ప్రైజ్‌లు ప్రేమను తెలిపేవిగా ఉండాలి. క్రియేటివ్‌గా ఆలోచించాలి. ఇరవైల్లో ఉన్న ఆలోచనల్ని అరవైల్లో కూడా కొనసాగించాలి. ఇద్దరి మధ్య ఉన్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవాలి. అప్పుడప్పుడూ వారి ఫోటోలు, వీడియోలు చూసుకుంటూ తీయటి జ్ఞాపకాల్ని గుర్తు చేసుకోవాలి. ముఖ్యంగా ఇద్దరి మధ్య నమ్మకం ఉండాలి. దాన్ని సన్నగిల్లనీయ కూడదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకోవాలి. ఒకరిని ఒకరు ప్రోత్సహించుకోవాలి. చెడు అలవాట్లకు బానిసగా మారినవారు మరో వ్యక్తికి ప్రేమను పంచలేరు. అందుకే ప్రేమలో వ్యక్తిత్వం చాలా అవసరం. ఇటీవల కాలంలో ఉద్యోగం, ఇతరత్రా జీవనశైలి మార్పుల కారణంగా దంపతుల మధ్య దూరం పెరుగుతోంది. దాన్ని తగ్గించడానికి అప్పుడప్పుడూ విహార యాత్రలకు వెళ్ళాలి. రోజులో ఇద్దరూ కలిసి కొంత సమయాన్ని గడపాలి. పిల్లలతో కలిసి సరదాగా గడపాలి. ఆరోగ్యమైన పరిస్థితుల్ని ఏర్పరచుకోవాలి. అసలు ప్రేమ అంటే సమాజంలో అందరి మంచిని కోరుకోవడమే.



- డాక్టర్ టి.ఎస్. రావ్,
పిహెచ్.డి., కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, విజయవాడ.

ప్రేమంటే స్వేచ్ఛే

ప్రేమంటే ఏమిటంటే... అది ప్రేమిస్తేగానీ తెలియదు. మరి ప్రేమించడానికి ముందుగా ప్రేమంటే ఏంటో తెలియాలి కదా? అవును తెలుసుకోవాలి... కానీ పేరుపొందిన సిద్ధాంతకర్తలు చాలా విషయాలపై గ్రంథాలు రాశారు కానీ ప్రేమను సిద్ధాంతీకరించి గ్రంథస్తం చేయగలిగారా? కొందరు జ్ఞానులూ, విజ్ఞానులూ ప్రేమలో ఇద్దరి మధ్యన ఉండాల్సిన నియమనిబంధనలు చెప్పారు. మరి కొందరు ప్రేమంటే ఇద్దరి మధ్య నియమనిబంధనలు లేకపోవడమే అన్నారు... ప్రేమలో నియమనిబంధనలు ఉంటాయా? ఉండవా? నియమనిబంధనలు లేని బంధం ఉంటుందా? ఉంటే అలాంటి బంధాన్ని ఏమనాలి? ఒక మనిషికి మరో మనిషితో గల సంబంధం ప్రేమ బంధమని నిరూపించేది ఎలా? అసలు ప్రేమకు నిరూపణలు అవసరమా? ఆచరణ అవసరమా? ఇంతకీ ప్రేమంటే ప్రశ్నా? లేక సమాధానమా? అంటే సమాధానమే అయివుండాలి. ఎందుకంటే నిరూపణ ప్రశ్నతో మొదలైతే, ఆచరణ సమాధానంతో మొదలౌతుంది... ఒక విధంగా వ్యక్తుల మధ్య సమాధానమే ప్రేమను జీవింపజేస్తుందని ఒప్పుకోక తప్పదు. సమాధానం అంటే ప్రశ్నకు తావు ఇవ్వకపోవడం. అనుమానాలనూ, అపార్థాలనూ దరిచేరనీయకుండా కలిసి జీవించడం. వ్యవస్థతో ముడిపెట్టి వ్యక్తిని విమర్శించకుండా ఉండటం. వ్యక్తిని వ్యక్తిగానే అభిమానించడం. ఏదీ ఆశించకుండా ఆరాధించడం... ఇవి నియమనిబంధనలు కావు, స్వేచ్ఛకు తార్కాణాలు. అంటే ప్రేమలో స్వేచ్ఛకే ప్రాధాన్యత ఉండాలి.

ఉందో ఎదుటి వారికి చెబితేనే అర్థమవుతుంది. మాటల్లో చెప్పలేనప్పుడు ఒకరి భావనను ఇంకొకరు వేరుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంటుంది. దాని వలన సమస్యలు ఏర్పడతాయి. కనుక సాధ్యమైనంత వరకూ భావాలను బయటకు చెప్పాలి. ఒక సంఘటన జరిగిన సమయంలో మాట్లాడకుండా భవిష్యత్తులో దాని ప్రస్తావన తీసుకువచ్చి ఉన్న సమస్యను జటిలం చేయడం కన్నా సంఘటన జరుగుతున్నప్పుడే ప్రశాంతంగా పరిష్కరించుకోవడం ఉత్తమం. జరిగిపోయిన విషయాన్ని తిరిగి తోడటం వలన సమస్య పెద్దది అవుతుంది తప్ప తరగదు. ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ ఇలాంటి సందర్భాల వలన క్షీణించే అవకాశం

ఉంటుంది. ప్రేమంటే ఇద్దరి మనసుల మధ్య బంధం మాత్రమే కాదు ఇద్దరి మనుషుల మధ్య సంబంధం కూడా. కనుక ప్రేమను మాటల ద్వారా, చర్యల ద్వారా తెలపవలసి ఉంటుంది.

మార్పు ఇష్టమైతేనే...

పెళ్ళికి ముందు ప్రేమికులుగా ఉన్నప్పుడు కేవలం ఎదుటి వ్యక్తిలో పాజిటివ్ గుణాలనే చూస్తారు. పెళ్ళైన తర్వాత 'నా సొంతం అయ్యింది' అనే భావన వస్తుంది. ప్రేమ పెళ్ళైనా, పెద్దలు కుదిర్చిన పెళ్ళైనా మొదట్లో ఆకర్షణ ఉంటుంది కనుక పొరపాట్లు, తప్పులు కూడా పెద్దగా పట్టించుకోరు. క్రమంగా నిజమైన జీవితంలో అడుగుపెడతారు. ఇద్దరిలో ఒకరు కెరీర్ గురించి ఆలోచించేవారైతే గమ్యాన్ని చేరడానికే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. పెళ్ళికి ముందు అలా చేయరు. ప్రేమ అనుకూలమైన సమయంలోనే పంచుకునేది కాదు. భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ, జీవితంలో స్థిరత్వాన్ని పొందే క్రమంలో ఒకరిపై ఒకరికి ప్రేమ తగ్గుతుంది. 'అప్పుడు ఇలా ఉన్నావు... ఇప్పుడు అలా లేవు...' అంటూ నిందించుకోవడం ప్రారంభిస్తారు. ఊహల్లో ఉన్న జీవితానికి నిజమైన జీవితానికి తారతమ్యం తెలిసిన తర్వాత కూడా ఒకరిని ఒకరు ఇష్టపడినప్పుడే ప్రేమ నిలుస్తుంది. మరోవైపు కుటుంబ పరిస్థితులు కూడా ప్రేమను ప్రభావితం చేస్తాయి. పెళ్ళైన తర్వాత కొత్త కుటుంబంలో బతకాల్సి ఉంటుంది. పెళ్ళికి ముందు తెలిసిన కుటుంబమే అయినా పెళ్ళి తర్వాత అదే కుటుంబంలో మనుషుల మనస్తత్వాలు అర్థం చేసుకుంటూ జీవించాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఇద్దరి మధ్య ప్రేమ సన్నగిల్లకుండా చూసుకోవాలి. ప్రేమలో అవతలి వ్యక్తికి పరిధులు గీయకూడదు. అలా జరిగితే బంధంలో కూడా పరిధులు ఏర్పడతాయి. అందుకే వ్యక్తిని వ్యక్తిగా ఒప్పుకోవాలి, గౌరవించాలి. మనస్ఫూర్తిగా ఒకర్ని ఒకరు అర్థం చేసుకుని, ఒదిగి బతకాలి. మనిషిలో మార్పు బలవంతంగా రాకూడదు, మనస్ఫూర్తిగా రావాలి. భాగస్వామిని నిజంగా ప్రేమించినప్పుడు సాధ్యమైనంత వరకూ వారికి ఇష్టం అయిన విధంగా ఉండాలి. దాని అర్థం పూర్తిగా మారాలని కాదు. ఇష్టమైనప్పుడు ఏదైనా అందంగా, ఆనందంగా అనుభవిస్తారని అర్థం. ఎవరైనా ప్రేమించేది, పెళ్ళి చేసుకునేది కలకాలం బతకాలి అనే ఉద్దేశమే అయితే మిగతావన్నీ ప్రేమ ముందు నిలవలేవు. అందుకే ప్రేమించేవారి కోసం చేసుకోవాల్సిన మార్పు ఇచ్ఛాపూర్వకంగా ఉండాలి.

డాక్టర్ జి. పద్మజ,
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

పక్కింటి పుల్లకూర

ఒక హోటల్‌లో ఒక వంటకమే అదుర్స్. మరో రెస్టారెంట్‌లో కూర్చుందామంటే కుర్చీలు దొరకవు. ఒక్కోసారి నాలుగు పేరున్న పాకశాలల రుచులు ఒకేసారి చూసేయాలనే కోరిక. ఇలా రకరకాల తిండిబాబుల బాధలకు టేబుల్ సర్దుతోంది ఫిన్‌ల్యాండ్‌లోని టేక్-ఇన్ రెస్టారెంట్. ఇందులో ఏమీ వండరు. దగ్గరలోని హోటళ్లలోని మెనూను ఆర్డరిస్తే తెప్పించి విందు వడ్డిస్తారు. ఈ సరికొత్త ఆలోచన ఓ యాప్ ద్వారా తట్టింది. వోల్ట్ అనే బాగా పేరొందిన ఫుడ్ డెలివరీ యాప్‌ను బాగా ఉపయోగించుకుంటూ ఈ పాప్-అప్ రెస్టారెంట్‌ను నడిపించేస్తున్నారు నిర్వాహకులు. గతేడాది నవంబర్‌లో హెల్సింకీ మహానగరంలో ప్రారంభమైన ఈ రెస్టారెంట్‌లో చుట్టుపక్కల 20 హోటళ్లకు చెందిన ఫుడ్‌ను ఆర్డరివ్వొచ్చు. ఇంకేంటి చైనీస్, జపనీస్, ఇటాలియన్, ఇండియన్, మెక్సికన్ ఇలా ఏ వంటకాల్తైనా పండుగ చేసుకోవచ్చు. టేక్-ఇన్‌కు వస్తున్న స్పందన చూస్తుంటే అక్కడ కూడా రానున్న రోజుల్లో టేబుళ్లు దొరకవేమో. పక్కింటి పుల్లకూర రుచెక్కువ.

ద్వేషం కలుపుతుందా!

ఎక్కడైనా అభిరుచులు కలిస్తే మనసులు దగ్గరవుతాయి. అలానే సామాజిక మాధ్యమాలు కూడా ఇరువురినీ కలిపే పనిపెట్టుకుంటాయి. కానీ 'హేటర్' అనే ఈ యాప్ పూర్తిగా వ్యతిరేకంగా పనిచేస్తుంది. వ్యక్తుల అయిష్టాలు, ద్వేషాల ద్వారా ఒకే రకం హేటర్‌లను పరిచయం చేస్తుంది. దీని సృష్టికర్త బ్రెండన్ ఆల్వర్ ఓ ప్రఖ్యాత ఆర్థిక సంస్థలో ఉద్యోగం మానేసి జోకర్‌గా మారాడు. ఆయన ఈ యాప్‌ను కూడా ఓ జోక్‌లానే మార్కెట్‌లోకి వదిలాడు. కానీ యూజర్లు మాత్రం సీరియస్‌గా తీసుకున్నారు. ఎందుకంటే ఇష్టాల కన్నా ఇరువురి మధ్య బంధాన్ని డిసైడ్ చేసేవి నచ్చని విషయాలే ఎక్కువ. ఆరాధ్య తారల కోసం విడాకులు తీసుకున్న బాపతులు వీరికి బాగా ఎరుకన్న మాట. ఒకరు క్రికెట్ అంటే పడిచస్తే మరొకరేమో ఆ ఆటంటేనే ఆమడ దూరం జరుగుతారు. వీరివురికీ లంకె కుదర్చడం కష్టమే. అదే ఇద్దరికీ అది నచ్చకపోతే పని తేలికైపోతుంది. ఈ ట్రిక్కును కనిపెట్టే ఆల్వర్ ఈ 'హేటర్'ను ముందుకు తెచ్చాడు. గతేడాది డిసెంబర్ నుంచి టెస్టింగ్ వర్షన్ వచ్చింది. ఈ ఫిబ్రవరి నుంచే హేట్ అటాక్ మొదలెట్టనుంది. అయితే ఇది జాతులు, ప్రాంతాలు, భావాలు, మతాలు వంటి సున్నితమైన విషయాల్లో ద్వేషానికి అనుమతినివ్వదు. ఇంతకీ పరీక్షా కాలంలో ఎక్కువగా ద్వేషించిన విషయాలేంటంటే అమెరికా అధ్యక్ష ఎన్నికలు, నిదానంగా నడిచే అలవాటు. కరెప్షే.. కదా!



వింత లోకం

పిచ్చాభిమానం

బ్రియాన్‌కు పాప్ సంచలనం బ్రిట్నీ స్పియర్స్ అంటే ఎంతో ఇష్టం. అతడి ఆరాధన ఎంతవరకు వెళ్లిందంటే తానే ఆమెలా మారిపోవాలనేంతగా. అది ఆమెలా గొప్ప గాయనిగా ఎదిగిపోవాలని కాదు. అచ్చు ఆమె రూపంలోకి మారిపోవాలని. ప్లాస్టిక్ సర్జరీలకు 50 లక్షలకు పైనే ఖర్చు చేశాడు. లాస్ ఏంజెల్స్‌కు చెందిన బ్రియాన్‌కు 17 ఏళ్లుండగా తన మార్పు మొదలెట్టేశాడు. బ్రిట్నీ నవ్వును పోలి ఉండేలా పలువరస మార్చుకున్నాడు. ఆ తర్వాత 14 ఏళ్లుగా 90 కాస్మెటిక్ సర్జరీలకు చేయించుకున్నాడు. బుగ్గలలోకి కొవ్వు ఇంజెక్ట్ చేయించుకోవడం నుంచి మీసాలు, గడ్డానికి లేజర్ ట్రీట్‌మెంట్, పెదాల్లో ఫిల్లర్‌లు, వెనీర్‌లు, బొటాక్స్ ఎన్ని చేయించినా బ్రిట్నీలా మాత్రం కనిపించలేకపోయాడు. అందుకేనేమో బ్రిట్నీ స్టెపుల్ని పట్టేసి ఆమెలా నాట్యం చేస్తూ నాలుగు రాళ్లు సంపాదించుకుంటున్నాడు. ఆమెలాగే దుస్తులు ధరించడం, ఆమెలాగే మాట్లాడటం, పాడటం వంటివి చేస్తూ పిచ్చిగా ఫాలో అయిపోతున్నాడు. నెలకు నలభై వేలకు పైనా ఫేస్ క్రీములు, లోషన్లకు తగలేస్తున్నాడు. వీడి అభిమానం పాడుగాను. స్నేహితులైనా బుద్ధి చెబుతారా అనుకుంటే 'హేయ్, హాయ్ బ్రిట్నీ' అంటూ మరింత చెడగొడుతున్నారు. పిదప కాలం విపరీత బుద్ధులు...!





చెన్నై కిల్పాక్ ప్రాంతంలోని వాసు వీధిలో ఓ ఇల్లుంటుంది. ఆ ఇంటిని గుర్తుపట్టడం కొంచెం కష్టం. ఎందుకంటే ప్రధాన వీధిలో ఉన్నా కరెంట్ వైర్లు, కేబుల్ కనెక్షన్లు కనిపించవు. చుట్టూ చెట్ల మధ్య దాక్కున్నట్టు నక్కి ఉంటుంది. మిగతా ప్రపంచానికి సంబంధం లేనట్టుంటుంది. నిజమే ఈ ఇంటిలో కాపురం ఉండాలంటే మిగతా ప్రపంచంతో సంబంధం అవసరంలేదు. కరెంటు నుంచి వంటింటి సరకు వరకు అన్నీ కూడా ఆ ఇల్లే సమకూరుస్తుంది. సోలార్ సురేష్ ఇల్లెక్కడా అని దాని పక్కనే నిల్చుని అడిగి విస్తుబోయే బదులు ఆ ఇంటి గురించి ఈ నాలుగు ముక్కలు తెలుసుకుని వెళితే మంచిది.

పచ్చని ఇల్లు

సోలార్ సురేష్ పేరు వచ్చింది మనోడికి సౌరశక్తి మీదున్న విపరీతమైన ఇష్టం వల్లే. ఆ మక్కువే తనింటిని సోలార్ ఇల్లుగా మార్చేసే వరకు వెళ్లింది. ఐఐటీ మద్రాస్, ఐఐఎమ్ అహ్మదాబాద్‌లో చదివి ఆ తర్వాత కొన్ని టెక్స్‌టైల్స్ కంపెనీల ఎగ్జిక్యూటివ్‌గా చేసి చివరకు ఓ కంపెనీకి ఎండీ అయ్యాడు. ఎందుకోగానీ ఐఐఎమ్ విద్యే శాటిస్ఫై అయ్యి ఐఐటీ విద్య పట్టించుకోనట్టు అనిపించింది. మనిషి వృత్తి, ప్రవృత్తి, అభిరుచి వంటి లిస్ట్‌లో ఏదో మిస్సయ్యిందనిపించింది. ఈ లోటు మనసుతోనే ఓసారి జర్మనీ సందర్శించాడు. అక్కడ ఎక్కడ చూసినా సోలార్ వెలుగుల ధగధగలు కనిపించాయి. కొన్ని ఇళ్లైతే పూర్తిగా స్వయం సమృద్ధితో ఉండి చిన్న చిన్న అవసరాలకు బయటకు వెళ్లాల్సిన పని లేకుండా ఉండటం ఆశ్చర్యం కలిగించింది. అంతే అప్పుడే డిసైడ్ అయిపోయాడు. తనింటిని కూడా ఇలా మార్చేద్దామని. తొలుత సౌర విద్యుత్‌కు మారదామని పెద్ద కంపెనీల చుట్టూ తిరిగాడు. ఓ ఇంటికి సోలార్ వ్యవస్థనిచ్చే చిన్న ప్రాజెక్ట్‌లు చేయలేమని చెప్పేశారు. రూట్ మార్చి సోలార్ ప్లాంట్ అమ్మకందారుల చుట్టూ తిరిగాడు. సురేష్ ఉత్సాహం నచ్చి అమ్మకందారు ఓ ఇంటి అవసరాలు తీర్చే చిన్న ప్లాంట్‌ను బిగించేందుకు సరేనన్నాడు. 2015 ఏప్రిల్ నాటికి ఒక కిలోవాట్ నుంచి 3 కిలోవాట్లకు అప్‌గ్రేడ్ చేశాడు. అలా విద్యుత్ సమస్య తీరింది. ఇప్పుడా ఇంట్లో 11 ఫ్యాన్‌లు, 25 లైట్లు, ఓ రిఫ్రిజరేటర్, కంప్యూటర్, వాటర్ పంప్, టీవీ, మిక్సర్ గ్రైండర్, అవెన్, వాషింగ్ మెషీన్, ఏసీకి సోలార్ విద్యుతే. గత నాలుగేళ్ల నుంచి ఒక్క పవర్ కట్ సమస్య రాలేదట. రాత్రుళ్లే కాదు వర్షాకాలంలోను విద్యుత్ సమస్యలు ఎదురవవట. మొన్నీమధ్య వచ్చిన ఓ తుఫాన్ వల్ల ఆ ప్రాంతమంతా కరెంట్ పోతే సోలార్ సురేష్ ఇంట్లోనే చుట్టు పక్కల వాళ్లు ఫోన్‌లు చార్జింగ్ పెట్టుకున్నారు. తర్వాత తిండి సంగతి. ఇంట్లోనే కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకుంటే పోలా అని కొన్ని కూరగాయలు, పండ్ల మొక్కల్ని పెంచేశాడు. ఇవే బాగా గుబురుగా పెరిగి ఆ ఇంటి చుట్టూ ఓ అడవి వాతావరణాన్ని కలిగించాయి. అందుకే బయట నుంచి సురేష్ ఇల్లు చెట్లతో కమ్మేసి కనిపించదు. వెదురు, లతలు, పొదళ్లతో ఇంటికి పచ్చదనం చుట్టడానికి కారణం ఉష్ణోగ్రతల్ని స్థిరంగా ఉంచడానికే. విద్యుత్ ఖర్చులు తగ్గుతాయి. కిచెన్ గార్డెన్‌లో దాదాపు 20 రకాల కూరగాయలు తాజా తాజాగా అందివస్తాయి. వంటింటి సరకులు వచ్చేశాయి సరే మరి వంట వండటమెలా. గ్యాస్ డెలీవరీకి ఫోన్ కలపాలా? అబ్బే అవసరం లేదండి. ఇంటి వ్యర్థాలతో ఓ బయోగ్యాస్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాడు. దగ్గరలోని మార్కెట్ నుంచి కూరగాయ వ్యర్థాల్ని తెచ్చి వేస్తుంటాడు. అందులోంచి వచ్చే గ్యాస్‌తో పొద్దున్న కాఫీ రాత్రి పాలు వరకు అన్నీ కాచేస్తారు. వర్షపు నీటిని కూడా ఒడిసిపట్టే వ్యవస్థ కూడా ఉంది. నీటిని శుద్ధి చేసేందుకు సేంద్రీయ వ్యవస్థ ఉంది. ఈ ఇంటి కథంతా తెలిసి చుట్టుపక్కల పాఠశాలలు తమ విద్యార్థుల్ని స్టడీ టూర్లకు పంపుతుంటాయి.

సురేష్ కూడా సోలార్ విద్యుత్, తనింటి మోడల్ గురించి ప్రచారం చేస్తూ ఇప్పటికే 20కిపైగా ఇళ్లు, సంస్థల్ని సోలార్‌లోకి తెచ్చేశాడు. అందుకే ద్వారకాదాస్ సురేష్ కాస్తా సోలార్ సురేష్ అయ్యాడు. ఆ ఇంట్లో కొడుకు, కోడలు, భార్యతో హాయిగా గడిపేస్తున్న సురేష్ కుటుంబం పచ్చగా కళకళలాడుతూ ఉంటుందని ఇంటిని చూసిన చాలామంది అంటుంటారు. ✸



ఒక దశాబ్దం క్రితం వరకు భారత్‌లో ప్రపంచ యానం అనే పదం కేవలం సినిమాలకి మాత్రమే పరిమితంగా వుండేది. ఇక కొత్త జంటల విహారయాత్రలూ చుట్టుపక్కల ప్రాంతాలు, రాష్ట్రాల సందర్శనతో ముడిపడి వుండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితిని దాటి కొత్త జంటలు సరదాగా పక్క దేశాలని చుట్టేస్తుంటే, కొందరు సాహసయాత్రల దిశగా సాగిపోతున్నారు. రొటీన్ లైఫ్‌కి దూరంగా యాత్రల్లో కొత్త అనుభూతిని పోగేసుకుంటోంది ఢిల్లీకి చెందిన ఓ యువ జంట. దక్షిణ అమెరికాలో ఆండీస్ పర్వత శ్రేణుల్ని అనుసరిస్తూ సాగుతోన్న వీరి ప్రేమ ప్రయాణం... పర్వతాల లోకపు యాత్రా విశేషాలు ఈ వారం మీ కోసం.

ఆండీస్ అంచు

ప్రేమ ప్రం

డబ్బుతో ఆనందాన్ని కొనలేము గానీ, దాన్ని సరిగ్గా ఖర్చు చేయడం ద్వారా కొంత సంతోషాన్ని పొందొచ్చనేది ఈ జంట ఫిలాసఫీ. అది విచ్చలవిడిగా, దుబారాగా వుండకూడదు. తమకి మరపురాని అనుభూతిని ఆనందాన్ని ఇచ్చేందుకు ఉపయోగించాలనుకున్నారు రోహన్, ప్రియామన్. ఢిల్లీకి చెందిన ఈ జంట కొంత కాలం సింగపూర్‌లో ఉద్యోగం చేసి డబ్బు సంపాదించినా ఆ యాంత్రిక జీవనంలో వారికి ఆనందానికి అర్థం వెతుక్కోవాల్సి వచ్చింది. అప్పుడే వారికి పర్యటన ఆలోచన తట్టింది. ఆస్తిపాస్తులు, ఉద్యోగాన్ని వదిలి బ్యాక్‌ప్యాకర్లుగా దక్షిణ అమెరికా చుట్టేసేందుకు సిద్ధమయ్యారు. ఆ ప్రయాణంలోనే వారికి మరికొందరు బ్యాక్‌ప్యాకర్లు పరిచయమయ్యారు. తరచు వారికి పరిచయమయ్యే యాత్రికుల్లో భారతీయుల సంఖ్య కాస్త తక్కువని, భారతీయ సాంప్రదాయాలు, ఆచారాల గురించి తెలుసుకోడంతో పాటు బ్యాక్‌ప్యాకింగ్‌తో తమ అనుభవాలని పంచుకున్నారు. కొన్ని సలహాలు సూచనలని అందుకుని దక్షిణ అమెరికాలో వాలిపోయింది ఈ జంట. అక్కడ తక్కువ ఖర్చులో దొరికే హాస్టళ్లతోపాటు పేయింగ్ గెస్ట్‌లుగా అక్కడి ప్రజలతో మమేకమయ్యారు. కొన్నిచోట్ల స్వయంగా వండుకునేందుకు అనుమతి లభించడంతో భారతీయ వంటకాలని దక్షిణ అమెరికన్లకూ రుచి చూపించారు. ఆ రుచులన్నీ ఇరు దేశస్తుల మధ్య ఆప్యాయతని పెంచాయి. ఫిఫ్త్ అవెన్యూలో కాఫీ షాపులు, . వివిధ దేశాల్లో అక్కడి స్థానికులతో మమేకమవుతూ ఆ యాత్రా అనుభవాలు మరికొందరు భారతీయులకి ప్రేరణనిచ్చేలా వివిధ ప్రాంతాల్లో తమ సాహస యాత్రలు, మనసు దోచుకున్న ప్రదేశాలు, వింత అనుభవాలని ఫొటో ఫ్రేమ్‌ల్లో బంధిస్తూ ఇన్‌స్టగ్రామ్‌లో పొందుపరుస్తున్నారు.



హువాకాచైనా ఇసుక తెన్నెల్లో

ది రోడ్ ఆఫ్ డెత్

బొలీవియాలో ఉత్తర యున్గాస్ మార్గానికి 'రోడ్ ఆఫ్ డెత్' అని పేరుంది. వేల అడుగుల లోయలోకి నెట్టేసేంత ఇరుకైన ఘాటీ మార్గమది. దీనికి పొగమంచు సమస్య జతై చాలా రోడ్డు ప్రమాదాల్లో ఎన్నో ప్రాణాలు పోయాయి. ఈ మార్గంలో సైక్లింగ్ చేయడం సాహసమే. లా పాజ్ నుండి కొరైకో వరకు 56 కి.మీ. పొడవున సాగే సాహసోపేత సైక్లింగ్ రేస్‌లతో ప్రపంచ వ్యాప్తంగా



మాచూ పిచూ

పేరొందింది. దట్టమైన అమెజాన్ వర్షారణ్యానికి 900 మీ. ఎత్తున వున్న ఈ కొండ ప్రాంతంలో సింగిల్‌లైన్ మార్గంలో సైక్లింగ్ చేయాలి. ఏడాదికి 200పైగా ప్రయాణీకుల మరణాలు నమోదయ్యే ఈ ప్రాంతాన్ని 1955లో అత్యంత ప్రమాదకరమైన మార్గంగా గుర్తించారు. ఇక్కడ సైక్లింగ్ చేయడం రోహన్ ప్రియాలకి ఓ మరచిపోలేని థ్రిల్‌ని అందించింది.

వలస పక్షుల లావో లుక్రీ

బొలీవియాలో ఈ జంట మనసు హత్తుకుంది లావో లుక్రీ సరస్సు. ఇక్కడికి చేరుకోడానికి క్రుస్కో నుండి 25 కి.మీ. ప్రయాణించాలి. పురావస్తు శిథి ప్రకృతి దృశ్యాలతోపాటు వలస పర్యాటక ప్రాంతంగా పేరొందిన సేదతీరారు.

హువాకాచైన

నైరుతీ పెరూలోని ఇసుక గ్రామం హువాకాచైనా. ఇకా ప్ర దూరంలో వున్న ఈ ప్రాంతంలో వుంటాయి. ఈ ఎడారిలో ఏర్పడి అమెరికా ఒయాసిస్'. అక్కడ ని జనాభాకి ఆధారం. వందల అడ దిబ్బల్లో శాండ్‌బోర్డింగ్, డ్యూన్ కులతో అత్యంత కోలాహలంగా తిన్నెల్లో శాండ్‌బోర్డింగ్‌తో ఆనం

మాచూ పి

ఇన్‌కా చక్రవర్తి పా కుస్కో ప్రాంతంలో సవ అడుగుల ఎత్తులోనున్న నిర్మించినట్టు చరిత్రకార కట్టడాలతో పాటు ఎత్తైన నాగరికతను చాటే మ నిలిచిన ఈ ప్రాంతంలో పర్యటన కొనసాగింది. సురక్షితమైన ప్రాంతంగా బాలు నివసిస్తున్నాయి. సిద్ధహస్తులు. వాటి అవ ప్రధాన ఆదాయంగా వు బ్యాండ్స్ అమ్ముతూ వీళ్లకి పరిచం

చి

ఈక్వెడార్‌లో అత్యంత ఎత్తై 6263 మీ. ఎత్తులో ఒక క్రియా పర్వతం భూమధ్య రేఖ నుండి చ పర్వతాలుగా గుర్తించబడ్డాయి. ప పర్వతాన 4800 మీటర్ల ఎత్తుకు జంట. పలోమినో నదిలో జలకా శిల్పాలు, బగోటాలో నగర వీధుల

...ల్లో..

...యాణం

నా కళ్లతో

...లు, పర్వత లోయలు, పచ్చని ...లు, రకరకాల చేపలతో గొప్ప ... ప్రదేశంలో ఇద్దరూ

...శాండ్ బోర్డింగ్

...ల్లో ఒయాసిస్‌లని కలిగున్న ...న్స్ నుండి ఐదు కి.మీ. ...నావాసాలు తక్కువగా ... ఒక సహజ సరస్సు 'ది ...స్తున్న వంద మంది శాశ్వత ...ల ఎత్తున ఏర్పడ్డ ఇసుక ... రైడ్‌ల కోసం వచ్చే పర్యాట ...టుందీ ప్రదేశం. ఈ ఇసుక ... పంచుకుందీ ఢిల్లీ జంట.

... ట్రెకింగ్

...కుటి (1438–1472) కోసం ... మట్టం నుండి 7970 ...చూ పిచూలో ఒక ఎస్టేట్‌ని ... చెపుతుంటారు. చారిత్రక ...ర్వత ప్రాంతంగానూ, ఇన్కా ... కట్టడాలకి ఆనవాలుగా ...లుగు రోజుల పాటు ఈ జంట ...ర్యటకులకి అత్యంత ...ప్పబడే ఇక్కడ కొన్ని కుటుం...లు అల్లికల్లో ఇక్కడ మహిళలు ...ల ద్వారా వచ్చే డబ్బు వీరికి ...ంది. తన తల్లితో కలిసి రిస్ట ...యింది రొమిటా.

...రాజో

...పర్వత ప్రాంతం చింబొరాజో. ... అగ్ని పర్వతాన్ని కలిగున్న ఈ ... ఎవరెస్ట్ కంటే ఎత్తైన ...చుతో కప్పబడి వున్న ఆ ...కుని సెల్ఫీకి ఫోజిచ్చిందీ ...లు, ఫెర్నాండో బొటిరొలోని ...ప్రపంచవ్యాప్తంగా అక్కడికి

చేరుకునే గ్రాఫిటి కళాకారులు గోడలపై వేసిన చిత్రాలు, మెడిలిన్ నగర నిర్మాణాలు, బానోస్ లోని శాన్ మ్యార్టిన్ కనోపిల్లో ఊయలలూగిన ఆ అనుభూతులన్నీ వారికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయంటారు ప్రియా. వీరి పర్యటనల్లోనే భారతీయ పండుగలూ భాగమయ్యాయి. విదేశీయులని దేశీయ దుస్తుల్లో అలంకరించడంతోపాటు ఇక్కడి పిండివంటలూ వారికి రుచి చూపించేవారు. తరీ ఆలూ, పరాటా, కడాయ్ పనీర్, బటర్ చికెన్, పలావ్, వెజిటబుల్ జల్‌ఫ్రెజి, దాభా స్టైల్ చికెన్ రుచులకి విదేశీయులూ ఫిదా అయ్యారు. రుచికరమైన వంటకాలతోపాటు మసాలా చాయ్ తమని విదేశీయులతో ముడివేసిందట.

పెరూవియన్ దక్షిణ తీరంలో ఒక సరిహద్దుగా వుంటుంది పసిఫిక్ మహాసముద్రం. పెరూ నుండి 18 గంటల బస్సు ప్రయాణంలో ఈ తీర ప్రాంతానికి చేరుకున్నారు రాహుల్ ప్రియ. సూర్యాస్తమయాన్ని పూర్తిగా వీక్షించే అవకాశం లభించడమే కాదు అక్కడ జరుపుకున్న మూడో వివాహ వేడుక వాళ్ల ప్రయాణంలో మరింత ప్రత్యేకంగా నిలిచిపోయింది.

మెడిలిన్‌లో కర్వాచౌత్

కొలంబియా రాజధాని మెడలిన్‌కి చేరుకున్నాక వీళ్లు జరుపుకున్న తొలి భారతీయ వేడుక కరవాచౌత్. ఆ రోజు రాత్రి ఆహారం సర్గీకి కావాల్సిన వస్తువులు అక్కడ దొరకడం కష్టమనుకున్నారు. అయితే మెడిలిన్ మార్కెట్‌లో అవి లభించడం వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆలూ పరాఠా, పాస్తా కూడా ఆ రోజు ఆహారంలో చేరిపోయాయి. ఈ పండుగలో మెడిలిన్‌వాసులూ భాగమయ్యారు. వారితో కలిసి మన బాలీవుడ్ పాటలకి స్టెప్పులేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. అయితే పున్నమి చంద్రుడి కోసం ఎదురుచూస్తూ ఏకాంతంగా గడిపిన ఆ క్షణాలు వాళ్ల జీవితంలో మరుపు రాని క్షణాలుగా నిలిచిపోయాయి.

ఈ యాత్రలో దాదాపు తమలాంటి 25 మంది యాత్రికులని ఈ జంట కలుసుకుంది. వివిధ ప్రదేశాల గురించి వారు చెప్పిన కథనాలు వీళ్లలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. ఆనారోగ్య పరిస్థితుల్లో కోలుకునేలా చేశాయి.

బ్యాక్ ప్యాకర్లుగా వివిధ దేశాలని చుట్టిరావడం ఒక మరపురాని పర్యాటక అనుభవమే కాదు వివిధ మనస్తత్వాలు కలిగిన ప్రజలని, వివిధ వాతావరణ పరిస్థితులనీ తెలుసుకునేలా చేయడంతోపాటు ఆత్మస్థైర్యాన్నీ పెంచిందంటుందీ జంట.

- అద్దేపల్లి శర్వాణి

కవిత్వం

నీవింకిన ఈ దేహంలో

ఇంతగా
నాలోకి జ్ఞాపకాల జలపాతంలా
దుమికి
నాలో నీ విద్యుత్ రేఖల్ని
మండిస్తావనుకోలేదు
ఎండిన తటాకంలోకి
నీటి చెలమలా వచ్చావ్
కొన్ని కబుర్లు కొన్ని చూపులు
విసిరి ముంచేసావ్
నీ రెక్కల మాటున
చప్పుడు నేననీ తెలిసాక
సంబర పడిపోయాను
కాలాన్ని భుజాలపై మోసుకుపోతూ
ఋతువు ఋతువుకీ
నా మీద వాలతావ్.
ఏవో కోల్పోయిన అనుభూతులు
తిరిగి వచ్చినట్లు మథనపడుతుంటాను
నీవు తామర మీద
నీటిబిందువులా దొర్లి పోతుంటావ్
నాలోకి ఉషస్సులు వచ్చిపోతుంటాయ్
నీవు ఊరటగా మిగిలి పోతుంటావ్
అంతే
కాస్తంత బాధగా
నీవింకిన ఈదేహంలో
కిటికీ చూపులు
ఆశగా వెదుకుతుంటాయ్
నీవింకిన ఈ దేహంలో

- గవిడి శ్రీనివాస్
07019278368

స్పర్శాభిషేకం

అర్ధరాత్రెప్పుడో కిటికి విప్పుతానా
భళ్ళున వెన్నెల విరిసినట్టు
మళ్ళీ నా ఆలోచనల్లో నీవౌతావు..
మేఘాల భుజాన్ని తట్టి వెళ్ళిన మెరుపువై వచ్చేస్తావు..
నే కురుస్తున్న మేఘమై తట్టి వెళ్ళిన నీకై
నక్షత్రాలలో వెతికేలోగా
పున్నాగపూల తడిని నా వొళ్ళంతా కప్పేసి
ఇంతింత వెన్నెల కళ్ళేసుకొని వెళ్ళిపోతావ్
నీ స్పర్శాభిషిక్తమైన నా హృదయం
గులాబి కొమ్మలా జలజలా రేకుల్ని రాల్చేస్తే
ఆ చప్పుడు విన్నట్టు
నీవు మళ్ళీ నాపై నవ్వుల్ని కప్పుతావు
కళ్ళకు కలల్ని పరిచయం చేసిన నీకు
సన్నజాజుల పరిమళాలతో
సంతోషాల మూటను అందిస్తాను
అఖండ జ్యోతిలా వెలిగే నీ అప్యాయతకు
పారిజాత పరిమళమై ప్రణమిల్లుతాను..

- కళ్యాణదుర్గం స్వర్ణలత
9848626114

రేడియో సంబరం

తెలుసా

- ప్రతి ఏటా ఫిబ్రవరి 13న ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటారు.
- మొదటగా 2010లో స్పెయిన్ రేడియో డే గురించి ప్రతిపాదించింది.
- పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాల వరకూ సులభంగా అందుబాటులో ఉండి వినోదం అందించే ఏకైక సమాచార సాధనం రేడియో మాత్రమే.
- రేడియో ప్రసారాలు భారతదేశంలో 1920లో ప్రారంభించారు. మొదటి కార్యక్రమాన్ని 1923లో 'రేడియో క్లబ్ ఆఫ్ బొంబాయి' ద్వారా ప్రసారం చేశారు.
- మొదటగా జులై, 1927లో ముంబై, కోల్‌కతా నగరాల్లో 'ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ' ప్రసారాలు చేసింది.

- దీనిని వాస్తవానికి వైర్లెస్ టెలిగ్రాఫ్ అని పిలుస్తారు. రేడియో తరంగాలను ప్రసారం చేయడానికి మోర్స్ కోడ్‌ను ఉపయోగించారు.
- ఇండియో సంకేతం ద్వారా ప్రమాద విషయం తెలుసుకుని.. మునుగుతున్న టైటానిక్ నౌకలో ఉన్న 700 మంది ప్రాణాల్ని కాపాడుకోగలిగారు.

- టైటానిక్ దుర్ఘటన తరువాత 1912 రేడియో చట్టం ప్రకారం ప్రతి నౌకలో తప్పనిసరిగా ఇద్దరు రేడియో ఆపరేటర్ల అవసరం ఉందని ఆమోదించారు.
- ప్రపంచంలో మొట్టమొదటి వాణిజ్య రేడియో స్టేషన్‌ను పిట్స్‌బర్గ్ బయట ఒక గ్యారేజీలో ప్రారంభించారు.

- ఆల్ ఇండియా రేడియోలో ప్రసారమయ్యే ఐకానిక్ ట్యూన్‌ను వాల్టర్ కాఫ్మన్ స్వరపరిచారు. ఈయన భారతీయ సంగీతం మీదే పరిశోధన చేసిన వ్యక్తే కాక కొన్ని చిత్రాలలో కూడా నటించాడు.
- మొట్టమొదటి న్యూస్ బులెటిన్ 1936 జనవరి 19న ప్రసారం చేయబడింది.
- 1959లో చే గువేరా భారతదేశ పర్యటనకు వచ్చినప్పుడు ఆల్ ఇండియా రేడియోలో ఇంటర్వ్యూను కె.పి.భానుమతి రికార్డు చేసింది.

- 1936లో ఆకాశవాణి ప్రభుత్వ సంస్థగా అవతరించింది.
- ఐరాస నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 44 వేల రేడియో స్టేషన్లు పనిచేస్తున్నాయి.
- అభివృద్ధి చెందిన దేశాల్లో సుమారు 75 శాతం గృహాల్లో రేడియోను వినియోగిస్తున్నారని అంచనా.
- ఐరాసలో ప్రస్తుతమున్న రేడియో స్టేషన్ల కంటే ఎక్కువ పవరున్న రేడియో స్టేషన్లు 15 వేల దాకా ఉన్నాయని అంచనా.

- ప్రపంచవ్యాప్తంగా సరాసరిన ముగ్గురికి ఒక రేడియో చొప్పున ఉపయోగిస్తున్నారట.
- ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'వివిధ భారతి' ఛానల్ మొదట్లో ప్రత్యేకించి వాణిజ్య ఛానెల్‌గానే ఉండేది. దీనిలో ప్రసారమైన 'బినాకా గీత్‌మాల' అత్యంత ప్రజాదరణ పొందింది.
- ఆకాశవాణి తెలుగులో మద్రాసులో తొలి ప్రసారాలు చేయగా, 1948 అక్టోబర్ 12న తొలి తెలుగు రేడియో స్టేషన్‌గా విజయవాడ కేంద్రం ప్రారంభించబడింది. ఇందులో డిసెంబరు నుంచి ప్రసారాలు ప్రారంభించింది.
- న్యూస్ జనరేషన్ డాట్ కమ్ ప్రకారం అమెరికాలో 90శాతం జనాభా రేడియోను ఉపయోగిస్తున్నట్లు అంచనా.

- ప్రపంచంలోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఆకాశవాణి ఒకటి. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.
- స్వాతంత్ర్యం నాటికి 6 ఆకాశవాణి కేంద్రాలు ఉండేవి. కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు, 337 ప్రసార కేంద్రాల (144 ఎమ్‌డబ్ల్యు కేంద్రాలు, 54 యస్‌డబ్ల్యు కేంద్రాలు, 139 ఎఫ్‌ఎం కేంద్రాలు)తో 77 ఆకాశవాణి కేంద్రాలు 99.13 శాతం ప్రజలకు సమాచారంతోబాటు విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి.
- ండియోను ఇటాలియన్ ఆవిష్కర్త మార్కోనీ కనిపెట్టాడు. ఈయన రేడియో ద్వారా కమ్యూనికేషన్ సాధ్యపడుతుందని నిరూపించిన వ్యక్తి. 1895లో ఇటలీకి మొదటి రేడియో సంకేతాన్ని పంపించాడు.



కథ

గోడ మీది సీతాకోక చిలుక

-చిత్తలూరి సత్యనారాయణ
9133832246

ఎన్నిసార్లు పరిశీలించానో అయినా వాళ్లనాపడం నా వల్ల కాలేదు. వాస్తవానికి వాళ్ల స్వేచ్ఛలో న్యాయముందనిపించింది నాకు.. అందుకే వాళ్లతో పాటు నేనూ ఆనందిస్తున్నాను. నాకు నా బాల్యం కనిపించి జాలి కలిగింది... అలా పక్షుల్ని వాటి స్వేచ్ఛాకాశంలో ఇష్టమొచ్చినట్లుగా ఎగురనిస్తున్నారని.. తరగతి గదిని ఆటస్థలంలా మార్చేస్తున్నా గమ్మునుంటున్నానని.. చాలాసార్లు హెచ్చరించారు కూడా.. బహుశా ఇక ఇదే చివరి హెచ్చరిక కావొచ్చు నా విషయంలో ... రాతి మను షులకు కూడా కొన్ని నియమాలుంటాయిగా మరి..

ఎప్పటిలాగే అటెండెన్సు తీసుకోవటం మొదలు పెట్టాను..రాజుగాడింకా క్లాసుకు రాలేదు.."వాడు కిందే వుండిపోయాడు సార్".. రొటీన్ సమాధానం పిల్లల్నుంచి కోరస్‌గా వొచ్చింది.. వాడొక్కడేంజేస్తున్నాడ్రా కింద?"... "ఆడుకుంటు న్నాడు సార్".. మళ్లీ రొటీన్ సమా ధానం.. వీడెందుకిలా క్లాసు టైమైపోయిందని తెలిసి కూడా.. ఆ కాస్త స్థలంలో.. అందునా ఒక్కడే ఏమా డతాడబ్బా... అని ఆలోచన మొదలయింది నాకు.

సెల్లార్లో వాడొక్కడే గోడ మీదున్న బల్లికేసి తీక్షణంగా చూస్తున్నాడు.. తల నిక్క బొడిచి ఎటో చూస్తోందది.. అటువైపు తల తిప్పాడు.. ఎదురుగా ఎక్కడ్నుంచి వొచ్చిందో ఓ సీతాకోక చిలక.. విషయమర్థమయిన రాజు.. ష్..ష్ అంటూ అరచేత్తో గోడ మీద తడుతూ బల్లిని తోలే ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కసారి తల, కళ్లు కూడా తిప్పలేదు బల్లి.. మెల్లగా కాస్త ముందుకు జరిగింది.. చిలక అక్కడే.. చాలా అందమైన రంగుల్లో.. నాజూకుగా.. చేత్తో తట్టినా రాలిపోయేంత మృదువైన రెక్కలతో బల్లి వైపు చూస్తూ..శత్రువును అంచనా వేయలేకపోతుందది.. కమ్మని విందు.. మిస్సవకూడదు.. బల్లి ఇంకో రెండు మెత్తని కదలికలు చేసింది.. రాజు గాడి గుండె వేగం పెరిగింది... ఏమీ చేయలేని విప్పారిన కళ్లు.. సీతాకోక కాస్త పైకి ఎగిరి వాలింది.. 'అమ్మయ్య'! చిన్న నిట్టూర్పు వాడిలో.. మెరిసినట్టే మెరిసి మాయమైంది.. నాలుక తెరిస్తే నోటికందేంత దూరంలోనే బల్లి.. ఎప్పుడు జరిగిందో ఏమో.. చేత్తో మళ్లీ తట్టాడు వాడు.. కాస్త కోపంగానే గుడ్లురిమింది బల్లి.. జర జరా వీడి చేతివైపు పాకింది. భయంతో చేతిని కిందకు వాల్చేశాడు...ఎగిరిపోతే బాగుండు ఇప్పుడయినా ఆ సీతాకోక.. పంజరం తలుపులు తెరిచినా ఎగరటం మరిచిన పక్షిలా ఏమిటది.. చిరాకొచ్చిందాడికి.. గోడకు దూరంగా జరిగి కాళ్లు తపతపా కొట్టాడు... వాడి కాళ్ల చప్పుడులో సీతాకోక ఆర్తనాదం కలిసిపోయిందా అన్నట్లు.. నిశ్శబ్దం కాసేపు.. బిగ్గరగా ఏడ్చాడు. బల్లి నోట్లో సగం కనిపిస్తున్న సీతాకోక దేహం.. వాడి ఏడుపు వైపు అదోలా కళ్లు చిట్లించి.. నోరొకసారి ఎగరేసింది. బల్లి.. చిలక మాయం.. కళ్లముందే ఎంత ఘోరం... పాపం అందమైన.. మృదువయిన సీతాకోక.. పాపం వాళ్లమ్మకిదంతా తెలిస్తే గుండెలు పగిలిపోతా యేమో అయినా వాళ్ళమ్మనొదిలి... అందమైన తోటలాంటి తన ఇంటినొదిలి.. ఈ కాంక్రీట్ జంగిల్లోకి ఎందుకెగిరిందో.. వాడి ఏడుపు తారా స్థాయికి చేరుకుంది.. దగ్గరికి





తీసుకున్నాను.. "పోనీలే నాన్న నేను నీకో కొత్త సీతాకోకను తెచ్చిస్తాను".. నాకదే కావాలి తెచ్చివ్వగలవా.. రాయి విసిరి కొట్టినట్టు వాడి

ప్రశ్న.. "ముందు క్లాసుకు పద నువ్వడిగినట్టే చేస్తాను".. వీపు మీద చేయి వేసి ప్రేమగా తడుతూ నడిపించాను.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి షాకయ్యాను.. క్లాసు ముందే ప్రిన్సిపాల్ సార్... ఎక్కడికెళ్లారు సార్?.. క్లాసెలావుందో ఒక్కసారి చూడండి.. నిజమే సార్ మీరన్నట్లు క్లాసులా మాత్రం లేదు.. ఒప్పుకున్నాను... రోట్లో తల పెట్టాక రోకటి పోటుకు వెరవటమెందుకు.. పిల్లలంతా నాలుగు గ్రూపులుగా విడిపోయి.. గది నాలుగు మూలలా ఏవేవో ఆటలు.. ఎంత సేపలా ఆడుతారో చూద్దామని నిలుచున్నట్లున్నారు ప్రిన్సిపాలు గారు.. పిల్లలు అతన్ని పట్టించు కోలేదు.. నన్నేమో చూసినా ఫర్వాలేదులే మన సారే కదా అన్నట్టుంది వాలకం.. "స్టాపిట్!"..పావు గంట నుంచి అణిచి పెట్టిన కోపం ఫౌంటెన్లా తన్నింది.. గది గోడలు ధ్వనించాయి.. అంతే పిల్లలంతా ఎక్కడి వాళ్లక్కడే శిలా ప్రతిమల్లా నిలబడిపోయి.. నావైపు జాలి చూపులు చూస్తున్నారు.. మీరయినా చెప్పి చావొచ్చుగా ప్రిన్సిపాలొస్తున్న సంగతి అన్న ప్రశ్నను నిశ్శబ్దంగా కళ్లతోనే సంధిస్తూ..."ఇది క్లాసు రూమనుకుంటున్నారా.. ప్లే గ్రౌండనుకున్నారా.. ఇంకోసారిలా పిచ్చి పిచ్చిగా ఆడారంటే టిసి ఇచ్చి పంపిస్తానేమనుకుంటున్నారో?".. పిల్లలపై తన అధికారాన్ని చూపిస్తున్నాడు.. మెల్లగా శిలా ప్రతిమలు తాము కూర్చునే చోటును వెతుక్కుంటూ కదలసాగాయి..." ఈ పీరియడ్ అయిపోయాక మీరోసారి నా రూముకు రండి!".. చెప్పేసి నిష్క్రమించారు ప్రిన్సిపాల్‌గారు...

నిశ్శబ్దంగా వున్న క్లాసు వైపోసారి తేరిపార చూశాను.. ప్రతి ఒక్కరి మొహాల్లో సీరియస్నెస్.. ఎప్పటిలాగే మెల్లగా నవ్వాను.. అంతే.. ఫౌంటెన్లోంచి నీళ్లు ఎగజిమ్మినట్టు చెల్లా చెదురయ్యారు పిల్లలు, కాదు, ఇప్పుడు పిడుగులు .. మళ్లీ ఆటలు మొదలు.. గోవిందుగాడొచ్చి దగ్గర కూర్చొని మెల్లగా అన్నాడు..."ప్రిన్సిపాల్సారసలే కోపం మీదున్నారు మీరు రాజుగాడ్ని క్లాసుకు తిరిగి తీసుకొచ్చారని.. మిమ్మల్ని తన రూముకు రమ్మని కూడా అన్నట్టున్నాడు ఇందాక వెళుతూ వెళుతూ..

ఎందుకు సార్? ఈ పూట కొదిలేయండి చదువుకుంటాం"...నాకూ టిసి ఇస్తారేమోనని బాధ వాడి మాటల్లో.."ఫర్వాలేదు లేవోయ్.. నువ్వే ఆటాడుతావో ఆడు చూడాలని వుంది" అన్నాను... వాడి వాతావరణాన్ని తేలిక చేద్దామని.. గదిలో వాడొక మూలకెళ్లాడు ఉత్సాహంగా.. వీడి కోసమే ఎదురు చూస్తూ మూలలో ముగ్గురు తోటి విద్యార్థులు వేచి వున్నారు.. కూతకొచ్చిన వీడిని పట్టి లాగేద్దామని.. ఇంత చిన్న స్పేస్లో అంత పెద్ద ఆట వీళ్లెలా ఆడతారో ఆశ్చర్యం కలిగింది. "కబడ్డీ ..కబడ్డీ..కబడ్డీ".. కూత పెట్టుకుంటూ గోవిందుగాడు రైడింగు చేస్తున్నాడు. ఎదురుగా ముగ్గురు.. మని..రాజేష్..భానుగాడు..ఆ చివరి నుంచి ఈ చివరికి ఎవడ్నో వొకడ్ని ఔట్ చేసే క్రమంలో మాంచి ఊపు మీద ఆడుతున్నాడు గోవిందు గాడు.."ఔట్!" కార్నరు దాటెళుతూ గోవిందు గట్టిగా అరిచాడు..." లేదు తొండి.. లేదు లేదు"... అంతే గట్టిగా అరుస్తున్నాడు భానుగాడు.. ఆట మాంచి రంజుమీదున్నది.. వాళ్ల ముఖాల్లో

వెలుగు వర్ణనాతీతం.. నిజంగా గ్రౌండులోనయితే ఇంకెంత ఆనందిస్తారో వీళ్లు అనిపించింది నాకు.. ఈసారి నా దృష్టి గదిలో కుడివైపు మూల మీద పడింది... ముగ్గురు విద్యార్థులు బెంచి మీద కూర్చుని క్రికెట్ ఆడుతున్నారు.. నాకు చాలా విచిత్రంగా అనిపించింది... క్రికెట్టంటే.. పదకొండుమంది ప్లేయర్లు.. పెద్ద గ్రౌండు... వికెట్లు..బాలు.. బ్యాట్లు.. ఇంత హంగామా వుండాలిగా.. మరి అవేమీ లేకుండా.. ఎలా ఆడు తారు క్రికెట్.. ఆశ్చర్యంగా గమనిస్తూ ఉన్నాను.. ముగ్గురిలో ఒకడు సుమిత్ రెండు వేళ్లు గాలిలోకి విసురుగా ఊపి చైతన్యగాడి ముందు డిస్ప్లే చూపించాడు.. రెప్పపాటు కాలంలో చైతన్యగాడు.. మూడు వేళ్లు విసిరాడు.."ఒకటి..వికెట్ పడింది"...సుమిత్‌గాడు విజయగర్వంతో అరిచాడు.. ఈసారి చైతన్యగాడు... ఐదు వేళ్లని డిస్ప్లే చేశాడు.. సుమిత్‌గాడు..రెప్పపాటులో రెండు వేళ్లు చూపాడు.."వికెట్ పడింది".. ఈసారి అరవటం చైతన్యగాడి వంతయింది.. హ్యాండ్ క్రికెట్ ఆ రకంగా ముగ్గురి మధ్య చాలా ఉత్సాహంగా జరుగుతుంది... తరగతి గదిలో ఇలా వాళ్ల క్రికెట్ ఆనందంగా సాగుతుంటే.. నాలోపల ఆశ్చర్యం గంగలా ఉప్పొంగుతోంది.. క్లాసంతా గోల గోలగా ఏదో ఆటలో లీనమై వున్నారు.. ఏంటా అని కాస్త దగ్గరికి జరిగి పరిశీలించసాగాను.. మరింత దగ్గరగా జరిగినా వాళ్లు నన్ను గమనించే స్థితిలో లేరు.. ఆ ఆటలో పూర్తిగా లీనమయి వున్నారులా ఉంది.. శివాని ముందు ఒక ఎరేజర్ వుంది.. పెన్సిలుతో గీసిన ఏదయినా బొమ్మో మ్యాటరో తప్పయితే సాధారణంగా దాన్ని ఉపయోగిస్తారు చెడపటానికి... కానీ విచిత్రం ఇక్కడ శివాని చేస్తున్న పని నన్ను మరింత ఆశ్చర్యంలో ముంచేసింది.. రబ్బరును ఎగరేసింది.. అదెళ్లి ఆమె ఎదురుగా వున్న పుస్తకంలో పడింది.. 'ఏ .. అంటూ కేరింతలతో తనను తానే అభినందించుకున్నట్లు చప్పట్లు చరుస్తుంది.. ఆమెకొక పాయింటొచ్చిందని ఉడుక్కుంటూ రోషిణి బుంగ మూతి పెట్టింది దిగులుగా.. రెండోసారి కూడా తానే విసిరింది ఎరేజరును శివాని ఇంతకుముందు గెలిచింది కాబట్టి.. కానీ ఈ సారి గురి తప్పింది.. ఎరేజరు బొమ్మలేని ఖాళీస్థలంలో పడింది.. తనోడిపోయి తనకు అవకాశమొచ్చిందని ఈ సారి రోషిణి గట్టిగా చప్పట్లు కొట్టింది.. ఇప్పుడు శివానిది దిగులు ముఖం.. రోషణి ఉత్సాహంగా ఎరేజరుని పుస్తకంలోని బొమ్మ మీదికి విసిరింది... హుర్రే అని గట్టిగా అరిచింది.. ఇలా ఒకరి తరువాత ఒకరు తమ ఆనందంలో తాము మునిగిపోతూ తెగ ఆడుకుంటున్నారు.. దాన్ని ఎరేజరు గేమ్ అంటారట పక్కనే వున్న గోవిందుగాడు వివరిస్తూ నాకు రన్నింగ్ కామెంటరీ ఇస్తున్నాడు.. మొత్తానికి పిల్లలీ రకంగా ఎవరి ఆటల్లో వాళ్లు మునిగిపోయి కేరింతలు కొట్టడం చూస్తుంటే నాకు ఆనందంతో కొంత ఆశ్చర్యం కలిగి నా చిన్ననాటి స్కూలు రోజులు గుర్తొస్తున్నాయి.. ఆశ్చర్యంతో చూస్తున్న నా ముఖ కవళికల్ని గమనించాడేమో ...గోవిందుగాడన్నాడు.."సార్! మీ చిన్నప్పుడు కూడా మీరు ఇలాంటి ఆటలే ఆడేవారా?"... చిన్నగా నవ్వి.."లేదురా".. మా ఆటలన్నీ వేరుగా వుండేవి.. మీలాగా మేము తరగతి గదిలో ఆటలేమిట్రా.. ఆకాశమంత ఆట స్థలముండేది మాకు.. మా టీచర్లెప్పుడూ చదువుతో పాటు ఆటలకూ అంతే ప్రాధాన్యమిచ్చే వారు ఇప్పటి మీకులాగనా"... అన్నాను.. మరైతే మా ఈ ఆటల్ని ఎందుకు సార్ ఎప్పుడూ చూడనట్టు చూస్తున్నారు.. వాడి సందేహాన్ని నా ఆశ్చర్యంతో ముడిపెట్టి అడిగాడు.. ఒరేయ్.. కొన్ని ఆటలు మాత్రం విశాలమైన మైదానంలో.. ఎంతో గొప్పగా ఎంజాయ్ చేస్తూ ఆడుకునే వాళ్లం.. మీరిప్పుడు ఆడుతున్న కబడ్డీ

చూస్తే నాకు మతిపోయింది... ఓ పక్కేమో మనసులో బాధ కలిగింది.. అదేమిటి అన్నట్టుగా చూశాడు గోవిందుగాడు నా వైపు.. నేను మళ్లీ చెప్పడం ప్రారంభించాను.. ఇప్పుడున్న క్రికెట్ స్థానంలో అప్పుడు మేము జిల్లగొన అని దాన్నే గిల్లి దండ అని కూడా అంటారు. కబడ్డీకి విరామమిచ్చినప్పుడు ఈ ఆట తరచుగా ఆడేవాళ్లం... నేల మీద చిన్న సన్నని గుంతలాగా మా చేతిలో వున్న కర్రతో నిలువు గాడిగా పొక్కిలి చేసేవాళ్లం.. దానిని బద్ది అనేవాళ్లం.. ఆ బద్దికి అడ్డంగా జానెడు కంటే తక్కువ సైజులో చిన్న కర్రముక్క నుంచి..ఈ పెద్ద లాఠీలాంటి కర్రతో చిన్న కర్రను దూరంగా బలం కొద్ది చిమ్మేవాళ్లం.. అదెళ్లి కొంత దూరంలో పడేది.. దానికి మేం కర్రతో చిమ్మిన బద్దికాడికి దూరాన్ని అంచనా వేసి... యాభై.. అరవై...ఎనభై...వంద... అని ఆటగాడు అనగానే...అవతలి ఆటగాడు కళ్లతోనే దూరాన్ని అంచనా వేసి మేం చెప్పిన సంఖ్యకు ఒకే అంటే మాకు మేం ఎంత సంఖ్యయితే చెప్పామో అన్ని పాయింట్లు మాకొచ్చేయి.. మరి వాళ్లకెట్ల సార్ అడిగాడు గోవిందు.. అయితే మేము చెప్పిన సంఖ్యపై అవతలి ఆటగాళ్లకు అనుమానం కలిగితే...వెంటనే పెద్ద కర్రతో వాళ్లే స్వయంగా ఆ చిన్న కర్ర ముక్క పడిపోయిన దగ్గర నుండి మేమున్న బద్ది వరకు కొలిచి చూసే వాళ్లు.. ఒక వేళ మేం చెప్పిన పాయింట్ల కంటే ఒక్కటి తగ్గినా ఇక ఆటలో మా ఆట రద్దయి అంటే మేం అవుటయి ఇక వాళ్లు ఆడటం మొదలయ్యేది.. సమయం దొరికినప్పుడల్లా ఆడే వాళ్లం ఈ ఆట.. నాకయితే ఈ ఆటంటే చాలా ఇష్టం గూడా" అంటూ నిట్టూర్చాను గోవిందును పరిశీలిస్తూ.. వాడు చాలా ఆసక్తికరంగా కళ్లు పెద్దవి చేసి వింటున్నాడు నా మాటల్ని.."అన్నట్లు మరిచాన్రోయ్ గోవిందు.. కర్ర ముక్కను దూరంగా చిమ్మాక అవతలి ఆటోడు దాన్ని తిరిగి బద్ది పైన నిలువుగా నిలబెట్టిన పొడుగు కర్రపైకి విసిరేవాళు ...వాడు విసిరిన కర్ర ముక్క ఈ నిలువు కర్రను తాకిందనుకో ఈ ఆటగాడు పెవిలియన్ దారి పట్టాల్సిందే.. అంటే ఇప్పటి క్రికెట్ లాంటి ఆటకి అది ఆరంభపు ఆట నమూనాలా అనిపిస్తది.. క్రికెటంటే అసలు బొత్తిగా తెలిసేది కాదు మాకు... అలాంటిది ఇవ్వాళ మీరు క్లాసు రూములో గూడా ఆడుతుంటే నాకెలా వుంటుంది అందుకే ఆశ్చర్యంతో ఊగిపోతున్నానోయ్"

అంటూ గోవిందువైపు తిరగ్గానే వాడు ముసి ముసిగా నవ్వుతూ... భలే వున్నయి సార్ మీ కాలపు ఆటలు అంటూ మెచ్చుకోలుగా చూశాడు నావైపు.. ఇంతలో పీరియడ్ బెల్లు మోగింది.. అప్పటిదాకా స్వేచ్ఛగా ఆటస్థలంలోలాగా ఆడుకుంటున్న వివిధ రకాల ఆటలన్నీ ఆపేసి ఒక్కసారిగా నిట్టూర్చారంతా.. ఇక ఆడుకునే ఛాన్సు మళ్లీ రేపీ టైముకిగానీ రాదన్న దిగులు అందరి మొహాల్లో స్పష్టంగా కనిపిస్తుంది..."సార్ సార్! ఈ పీరియడ్ కూడా మీరే తీసుకోండి సార్ సోషల్ సార్నడిగి"...క్లాస్ లీడర్ రాజుగాడొచ్చి అందరి తరపున నన్ను ప్రాథేయపడటం మొదలెట్టాడు. వాడి ముఖంలో ఇంకా అన్యాయంగా బల్లి నోట్లో బలయిపోయిన ఆ అందమయిన సీతాకోకచిలుక దిగులు నీడేదో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది... దగ్గరి

బంధువులెవరో చనిపోతే అన్నం తినబుద్ధిగాక.. ఎవరితోనూ మాట్లాడటమూ ఇష్టం లేక మౌనంగా ఎలా వుంటామో అలాగా రాజు క్లాస్ లీడరయినా.. ఓ మూల నిశ్శబ్దంగా కూర్చుండిపోయాడు అప్పటిదాకా తోటి విద్యార్థులంతా అన్ని రకాల ఆటల్లో మునిగిపోయి ఉంటే.. నేను కూడా వీళ్ల క్లాసు రూమాటలు ఆసక్తిగా గమనిస్తూ వుండిపోయానే గానీ.. వాడ్ని సెల్లారులోంచి క్లాసు రూములోకి తీసుకొచ్చాక గమనించనేలేదు.. బెల్లు మోగాక గానీ వాడితో పాటు నేనూ స్పృహలోకి రాలేకపోయాను.. సోషల్ సార్ని అడిగితే ఖచ్చితంగా కాదంటాడు.. సిలబస్ చాలా వుంది వీలు కాదు సార్ అంటాడు.. సమాజం గురించి వాటిలోని మంచి చెడులను విశ్లేషించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించే వీలు సోషలు టీచర్లకు మాత్రమే ఉంటుంది.. కానీ ఈ సారుకు మాత్రం ఎప్పుడూ సిలబస్ ధ్యాసే.. అదయిపోతే చాలు అమ్మయ్య అనుకుంటాడు.. పిల్లలకు అవసరమయింది తప్పా అన్ని బోధించే ఇలాంటి మాస్టార్ల జోలికి పోకుండా వుండటమే మేలు.. అదే చెబుతూ నా నిస్సహాయతను తెలియజేశాను రాజుగాడికి... ఉస్సూరుమంటూ కూర్చుండిపోయాడు.. ఇంకా సోషల్ టీచర్ రావటం లేదని గ్రహించి.. ఈ కాస్త గ్యాప్లో కూడా వాడు మళ్లీ సెల్లార్లోకి వెళ్లాలనే చూస్తున్నాడు.. నేను వాణ్నో కంట కనిపెట్టుకుంటూ తరగతి గుమ్మం ముందే నిలబడి వున్నాను పిల్లలపై కూడా ఓ కన్నేసుంచి.. గమనిస్తూనే ఉన్నాను... వాడి కళ్లు వెలుగుతో విప్పారాయి.. వాడికిష్టమైన మరో సీతాకోకచిలుక ఎప్పుడెగిరొచ్చిందో కిటికిలోంచి.. ఆటల్లో పడి నేనూ.. ఆలోచనలతో తలవంచుకుని రాజుగాడు గమనించలేదనుకుంటా...సెల్లారులోకెళ్లే నిర్ణయాన్ని క్షణాల్లో వాయిదా వేసుకున్నట్టుగా వాడా గోడ దగ్గరికి జరిగి తలెత్తి తీక్షణంగా దాన్నే చూస్తున్నాడు... విచిత్రమయిన రంగులతో రకరకాల నిలువు అడ్డం గీతలతో ఎవరో ఆర్టిస్టు దగ్గరుండి బొమ్మ గీసినట్లుంది సీతాకోక... తెల్లని గోడ మీద బంగారపు పట్టీలా మెరిసిపోతోంది.. దాన్నలా చూస్తూ ఉంటే రాజు గాడికి ఈ పీరియడ్ గూడ అయిపోయే సంగతి దెల్వదు..“అరేయ్ రాజూ”... పిలిచాను.. ఊహు...వాడి చూపంతా ఆ గోడమీది సీతాకోక మీదే.. లాభం లేదనుకుని దగ్గరికెళ్లి భుజమ్మీద చెయ్యి వెయ్యగానే ఒక్కసారిగా ఉలిక్కిపడి నా వైపు తిరిగి చూశాడు..“ఎందుకురా నీకు ఆ సీతాకోక చిలుకలంటే అంతిష్టం?” ...అడిగాను..“ఎక్కడో ఏ తోటల్లోనో హాయిగా ఎగరాల్సిన ఈ సీతాకోకలు మా ఈ జైలులాంటి బడిలోకొచ్చి వాలటాన్ని చూసి నాకు భలే దిగులేస్తుంది సార్.. పాపం వాటిని కూడా వాళ్ల అమ్మానాన్నలు బలవంతంగా తోటలోంచి తరిమేసినట్లున్నాయి సార్.. అచ్చం మా తల్లిదండ్రులు మమ్మల్ని చేసినట్టే.. పాపం ఒళ్లంతా రంగులతో ఎంతందంగా ఎంత మృదువుగా వుందో చూడండి సార్ ఆ సీతాకోక.. నున్నగా విశాలంగా వుంది కదాని..గోడమీద స్వేచ్ఛగా తిరగాలను కుంటుందేమో.. పాపం ఈ గోడల నిండా వాటిని భక్షించే రాకాసి బల్లులుంటాయనే స్పృహ వుండదేమో సార్ వాటికి.. ఇంతకు ముందు సెల్లార్లో ఏం జరిగిందో మీరు కూడా చూసే వుంటారుగా.. నా కళ్లముందే అంత ఘోరం జరిగింది.. తలుచుకుంటే నాకిప్పటికీ ఏడుపొస్తోంది.. అదిగో ఆ మూల మీద ఆర్రెడి ఒక బల్లి రాక్షసి పొంచి వుంది చూశారా.. కనీసం దీని ప్రాణాలయినా కాపాడాలని వుంది సార్.. అందుకే ఇక్కడే నిలబడి ఆ బల్లినిక్కడిదాకా రాకుండా అడ్డుకుందామని మీరు పిలిచినా వినిపించు కోకుండా నా చూపంతా సీతాకోక మీదే నిలిపాను సార్” అన్నాడు వాడు.. అప్పుడు చూశాను వాడన్నది నిజమే... బల్లొకటి దొంగలా ఆ సీతాకోకని కనిపెట్టుకునే వుంది.. ఒకదాని తర్వాత ఒకటి మెల్లగా కాళ్లను జరుపుకుంటూ బల్లి ముందుకు కదులుతోంది. తన ఆహారానికి దగ్గరయ్యే కొద్దీ దాని వేగం కూడా పెరుగుతోంది... సీతాకోకలో మాత్రం ఎలాంటి చలనం లేదు.. అదే ఆశ్చర్యమేసింది నాకు.. తనని తాను రక్షించుకునే ప్రయత్నం కూడా ఎందుకు చేయటంలేదది.. తన శత్రువు దగ్గరవుతున్నా దానిలో కాస్త చలనం కూడా లేదేమిటి.. ఆలోచిస్తూ రాజుగాడి వైపు చూశాను.. ఈ సారి వాడి చేతిలో మాస్టారి బెత్తముంది.. పొంచి చూస్తున్నాడు ఇంకాస్త ముందుకు జరిగితే బల్లికి గట్టిగానే బుద్ధి చెప్పాలని చూస్తున్నట్టుగా వుంది వాడి వాలకం..“ఒరేయ్ బల్లిని చంపితే మహా పాపం తెలియదా”.. అన్నాను.. మరి అంతందమయిన మృదువైన సీతాకోకను అది చంపితే తప్పు లేదా... విసురుగా బుల్లెట్టొదిలాడు వాడు.. నేను చెప్పాలనుకున్న సమర్థింపు సమాధానం నాకే నచ్చలేదు.. వాడికవసరం అనుకున్నాను.. బల్లి ఇంకాస్త ముందుకు జరిగింది.. నాలోనూ ఆందోళన.. రాజుగాడు అలర్టయ్యాడు.. చేతిలోని కర్ర గాలిలో సిద్ధంగా వుంది.. సీతాకోక చిలుక రెండు రెక్కల్ని



వెడల్పుగా అని నిక్కబొడిచింది.. బహుశా ఎగరటానికి తనని తాను సిద్ధపరుచు కుంటుందా.. ఏమో తన శత్రువును గమనించన ట్టుగానే వుంది ఇంకనూ.. శత్రువు తన ఆహారం కేసి గురి చూస్తున్నాడు. నేను రాజును గమనిస్తున్నాను..వాడి చేతిలో కర్ర వాడి చేయిలాగే వణుకుతోంది గాలిలో..ఊపిరి బిగబట్టి బల్లినే చూస్తున్నాడు.. ముందు కాలును కొంచెం ముందుకు చాపి వెనుక కాలును సవరించుకుని.. తలను మాత్రం ఎక్కుపెట్టిన తుపాకిలా సీతాకోక వైపు అదను చూసి అందుకునేందుకు సిద్ధంగా వుంది.. నేను కూడా ఊపిరి బిగబట్టి చూస్తున్నాను.. బల్లి నిదానంగా నాలుకను బయట పెట్టి ఆహారంపైకి బుల్లెట్లా సంధించేందుకు సమాయత్తమవుతున్నట్లుగా తలను కాస్త పొజిషన్లోకి తేబోయింది..అంతే.. ఫాట్ మని శబ్దం.. ఒక్కసారి ఒళ్లు జలదరించింది నాకు.. కిందకు చూశాను.. ఆ దెబ్బకు కిందపడ్డ బల్లి గిలగిల్లాడుతూ చావుకు దగ్గరలో ఉంటుందనుకున్నా... కానీ మళ్లీ తలెత్తి గోడ మీదికి చూసేసరికి.. అక్కడ బల్లి లేదు.. సీతాకోక మాత్రం గది అంతా ఎగురుతూ కనిపించింది.. బయటికి వెళ్లే దారి కోసం వెతుక్కుంటున్నట్లనిపించింది.. నేనూహించినట్టు రాజుగాడు బల్లిని చంపాలనుకోలేదు.. కేవలం దాని పక్కనే గోడ మీద కర్రని తాడించి బెదిరించాడని అర్థమయింది.....

వాడి సమయ స్ఫూర్తికి సీతాకోకను కాపాడాలనే వాడి ధీరత్వానికి ముచ్చటేసింది నాకు.. బల్లి బతుకు జీవుడా అనుకుంటూ గోడ మీద మరో వైపుకు దూరంగా జర్రున పాక్కుంటూ వెళ్లి మాయమైంది..సీతాకోక తన ఎగిరొచ్చిన తోట కోసం వెతుక్కుంటూ స్వేచ్ఛగా ఎగురుతోంది.. తరగతి గది ఎప్పటిలాగే ఆటస్థలంగా మారిపోయింది.. మాయమైన బల్లి మళ్లీ తిరిగిరాదన్న భరోసా ఇచ్చేదెవరు.. కాసేపు ఈ గదిలో స్వేచ్ఛ లభించిన సీతాకోకను తన సొంత గూటికి చేర్చేదెవరు.. ఆట స్థలం లేని ఈ కార్పోరేటు బడిలో.. కాసేపు నా పర్యవేక్షణలో పిల్లలంతా ఆట స్థలంగా మార్చుకొని ఆనందిస్తున్న ఈ తరగతి గదిని... మళ్లీ జైలులా మారకుండా విముక్తిని ప్రసాదించేదెవరు.. ప్రశ్నలకు సమాధానం దొరకలేదు గాని..“ప్రిన్సిపాలు సార్ మిమ్మల్నొక సారి అర్జెంటుగా తన రూముకు రమ్మంటున్నాడు సార్.. సోషల్ మాష్టారు గూడా ఆయన రూంలోనే ఉన్నారు”... అని అటెండరు కమ్ ఆయమ్మ చెప్పగానే.. పై వాటన్నిటి విముక్తి సంగతేమోగాని ..ప్రిన్సిపాల్ గారు మాత్రం నాకీ స్కూలు నుండి విముక్తిని కలిగించే పనిలో చాలా సీరియస్గా వున్నారని మాత్రం అనిపించి.. క్లాసువైపోసారి ఆప్యాయంగా చూసి..మెట్లు దిగి ఆయన రూము వైపు కదిలాను.

✦

'తరిమెల'ను చదవాలి







తరిమెల నాగిరెడ్డి... రాష్ట్ర ప్రజానీకానికి, ముఖ్యంగా వామపక్ష శ్రేణులకు ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయనవసరం లేదు. ఆయన శత జయంతిని పురస్కరించుకుని తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు తొమ్మిది పుస్తకాలను తెలుగు ప్రజానీకానికి మళ్లీ అందుబాటులోకి తెచ్చింది. తరిమెల ప్రఖ్యాత రచన 'తాకట్టులో భారతదేశం'తో పాటు ఆయన జీవితమూ, రాజకీయాలు, నమ్మిన సిద్ధాంతాలు, వాటిని ప్రజాక్షేత్రంలో ఆచరణలో పెట్టిన తీరుపై రాసిన వ్యాసాలు, ఇంటర్వ్యూలు ఉన్నాయి. వీటితో పాటు పార్వతీపురం కుట్ర కేసుకు సంబంధించిన 'సూర్యోదయం కుట్ర కాదు' రచనను భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత రాజకీయాలపై ప్రముఖుల వ్యాసాలు, ఉపన్యాసాలు, జీవిత విషయాలతో ఉన్న సంకలనాన్ని మరికొన్ని పుస్తకాలను కూడా మెమోరియల్ ట్రస్టు పునర్ముద్రించింది.

రాష్ట్రంలోనూ, దేశంలోనూ వామపక్ష ఉద్యమ నడక, నడత, ఎదుర్కున్న నిర్బంధం, చేసిన పోరాటం, నాయకుల, కార్యకర్తల అసమాన త్యాగాలు, సైద్ధాంతిక సమస్యలు, ఆచరణ గురించి ఇప్పటికే ఎన్నో పుస్తకాలు వచ్చాయి. ఆ కోవలోనే ఈ పుస్తకాలు సైతం వివిధ అంశాలను చర్చించాయి. అంతర్గత విషయాలను ప్రస్తావించాయి. అదే సమయంలో ఈ పుస్తకాల్లో వ్యక్తపరిచిన అభిప్రాయాలు, విషయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యే అవకాశం ఉంది. ఆ విధంగా ఒక చర్చకు ఈ పుస్తకాలు దారి తీయవచ్చు. వామపక్ష నేతల జీవనశైలి గురించి, రాజకీయాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్నవారికి ఈ పుస్తకాలు ఉపయోగపడతాయి. ఏమైనప్పటికీ వామపక్ష ఉద్యమం అనేక సవాళ్లను ఎదుర్కుంటున్న ప్రస్తుత సమయంలో తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందించాల్సిందే.

ఆంధ్ర మహాసభ స్థాపన, నిర్మాణం, పాత్ర తదితర అంశాలపై జితేంద్రబాబు రాసిన రచనల్లో ఒకదానికి భీమిరెడ్డి నరసింహారెడ్డి రాసిన ముందుమాటను వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం శీర్షికతో ముద్రించిన పుస్తకంలో పొందుపరిచారు. దీంతో పాటు గురవారెడ్డి రాసిన 'ఆ నాటి జ్ఞాపకాలను' చేర్చారు. 'తెలంగాణలో ఆంధ్ర మహాసభల చారిత్రాత్మక పాత్రను భీమిరెడ్డి నరసింహారెడ్డి ముందుమాటగా ఎంతో వివరంగా రాశారు. ఈ పుస్తకం నేటి తరం అధ్యయనానికి ప్రయోజనకారిగా ఉంటుందని భావిస్తున్నాం' అని ప్రచురణకర్తలు పేర్కొన్నారు. బిఎన్ పేరుతో ప్రచురితమైన ఈ ముందుమాటపై అప్పట్లోనే తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. అనేక రకాల అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఆ ముందుమాటను భీమిరెడ్డి నరసింహారెడ్డి అసలు రాయనే లేదని, ఆయన పేరును వాడుకున్నారన్న వాదన కూడా గట్టిగా వినిపించింది. దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత లేదు. తరిమెల నాగిరెడ్డి శత జయంతి సందర్భంగా వామపక్ష ఐక్యత కోసం సభలు, సెమినార్లు నిర్వహిస్తున్న ప్రస్తుత సమయంలో ఈ తరహా రచన ఆ లక్ష్య సాధన కోసం ఏ మాత్రం ఉపయోగపడుతుందో ప్రచురణ కర్తలే ఆలోచించాలి!

-వి. రాజగోపాల్

కొత్త పుస్తకాలు

పుస్తకం ...	వెల(రూ.లో)
ప్రజాసేవల తరిమెల నాగిరెడ్డి	- 90/-
తరిమెల నాగిరెడ్డి గురించి ఇంటర్వ్యూలు..జ్ఞాపకాలు	- 90/-
తరిమెల నాగిరెడ్డి జీవితము-రాజకీయాలు	-50/-
భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత రాజకీయ ఉద్యమ నిర్మాణ దృక్పథాలు- వైఖరులు	- 200/-
మన లెనిన్	- 25/-
నూతన చైనా, నూతన ప్రపంచం	- 50/-
సూర్యోదయం కుట్ర కాదు (కుట్రకేసుల సమాచారం)	- 90/-
వీరోచిత తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం	- 50/-
తాకట్టులో భారత దేశం	- 120/-

ప్రతులకు
మైత్రీ బుక్ హౌస్ , జలీల్ వీధి, అరండల్‌పేట, కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ- 520002
సెల్ 9848631604





'మూగ' ప్రేమ

ఓ వీధి కుక్క దారికి అడ్డంగా పడుకుంటే రాయి తీసుకుని కసిగా కొట్టి చేతులు దులుపుకునే సన్నివేశాలు కనిపిస్తూనే ఉంటాయి. కాస్త హృదయం ఉంటే అయ్యో ఎందుకలా కాలు విరగ్గొట్టారనిపిస్తుంది. ఢిల్లీలో రోజూ కనిపించే ఓ సన్నివేశం మాత్రం జంతు ప్రేమికుల కంట తడిపెట్టించేది మరో విధంగా. ఇక్కడ ఓ అమ్మ ఆప్యాయంగా వీధి కుక్కల్ని నిమురుతూ వాటి కడుపు నింపుతూ కనిపిస్తుంది. ఇలా ఒక్కటి కాదు పది కాదు ఇప్పటి వరకు ఆమె కరుణకు, రక్షణకు విశ్వాసం చూపిస్తున్న వీధి కుక్కలు పదివేలకు పైనే. ఒక ఓమ్ని వ్యాన్‌లో ఓ చిన్న పాటి బృందంతో వచ్చి అక్కడున్న వీధి కుక్కల్ని అక్కున చేర్చుకుంటుంది. వాటి కడుపు నింపుతుంది. ఏవైనా గాయపడితే మందు వేసి కట్టుకట్టి ఊరట కలిగిస్తుంది. రోగాల బారిన పడకుండా ప్రి-వ్యాక్సిన్‌లని వేస్తుంది. అనాథల్లా తిరుగుతున్న బుజ్జి కుక్క పిల్లల్ని ఎవరైనా పెంచుకునేలా ప్రోత్సహిస్తుంది.

మంచు తుప్పర్లతో ఢిల్లీ నగర వీధులన్నీ మసకబారాయి. అప్పటికి సమయం ఉదయం తొమ్మిది గంటలు. దక్షిణ ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఎన్‌క్లేవ్ వీధిలో ఓ చెత్త కుండీ నుండి కళ్లు నిమురుకుంటూ వీధిలోకి కాలు మోపింది కాలూ. రిక్కీ, చీనూ కూడా దాన్ని ఫాలో అయ్యాయి. వాటి వెంటే మరికొన్ని నేస్తాలూ నడుస్తున్నాయి. ఇవన్నీ వీధికుక్కలే. అవి ఎదురుచూస్తోంది మరెవరి కోసమో కాదు రోజూ వాటి కడుపు నింపి ఆప్యాయంగా పలకరించే జస్జిత్ పురేవాల్ కోసం. ఇంతలోనే ఇన్‌డిగ్రీ ట్రస్ట్ అని రాసున్న ఓ చిన్న ఓమ్ని వ్యాన్‌లో సీనియర్ ప్యారా వెట్ అనుసేహ్‌తో కలిసి అక్కడికి చేరుకుంది జస్‌జిత్. వారితో పాటు తెచ్చిన రొట్టె ముక్కలని వాటికి అందించారు. గాయాల పాలైన శునకాలని పరీక్షించి వాటికి చికిత్స చేసిన తర్వాత అక్కడి నుండి మరో ప్రాంతానికి వేగంగా సాగిపోయారు. ఇలా సాయంత్రం ఐదు గంటల వరకు వీరి సేవలు కొనసాగుతూనే వుంటాయి. తన ఇంటి ముందున్న ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసిన కొన్ని హౌస్ కెనెల్స్‌లో మరికొన్ని చికిత్స పొందుతున్నాయి. కుక్కల కోసమే నిర్మించిన ప్రత్యేకమైన విశ్రాంతి గదుల్లో మరికొన్ని సేద తీరుతుంటాయి. రగ్గులతో అమర్చిన పడక, ఆహారం, నీరు వుంచిన బౌల్స్‌ని ఇక్కడ వుంచుతారు. మరో 20 శునకాలు జస్‌జిత్ ఇంట్లో పెంపుడు జంతువులుగా ఏళ్ల తరబడి తన ప్రేమని పొందుతుంటే ప్రమాదకర పరిస్థితిలో తన రెస్క్యూ హోమ్‌కి వచ్చిన బిబి తన బాడీగార్డ్‌గా మారిపోయింది.

సమీపంలోని కాలనీల్లో తిరుగుతుండే వీధి కుక్కల ఆకలి తీర్చేందుకు రోజూ ఉదయం 8 గంటలకు తన ఓమ్ని వ్యాన్‌లో బయల్దేరుతుంది. తొమ్మిదింటి లోపు మొదటి విడత ఆహార పంపిణీ పూర్తి చేసుకుని తిరిగి 10 గంటలకు పెద్ద మొత్తంలో ఆహారం, అత్యవసర వైద్య పరికరాలతో తన రెస్క్యూ బృందంతో కలిసి చేసే ప్రయాణంలో సాయంత్రం ఐదు గంటల వరకు వీరి సేవలు కొనసాగుతుంటాయి. గాయపడిన వీధికుక్కల్ని వెదికి వాటికి కట్టుకట్టే సందర్భాల్లో అక్కడి చిన్నారులూ వీరికి సాయపడుతుంటారు. కొన్ని సార్లు చిన్నారులే అనారోగ్యానికి గురైన వాటి గురించి సమాచారాన్ని ఇస్తుంటారు. అలా గతేడాది దీపావళి రోజు ఆర్.కె పురంలోని తమ వీధి చివర్లో ఓ కుక్క ప్రాణాపాయ స్థితిలో వుందంటూ ఓ చిన్నారి ఫోన్ చేశాడు. వెంటనే తన బృందంతో కలిసి ఆ ప్రదేశానికి చేరుకుంది జస్‌జిత్. విషప్రయోగం చేయబడడంతో అప్పటికే అది ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. యాంటీ బయోటిక్స్, ఇంజెక్షన్స్ ద్వారా విషాన్ని నిర్వీర్యం చేసేందుకు తెల్లవారుజాము వరకూ అక్కడే వుండాల్సి వచ్చినా ఓ మూగజీవాన్ని కాపాడడం దీపావళి రాత్రిని పట్టించుకోలేదు.

తన చిన్నతనంలో గాయపడిన జంతువులు



కనిపిస్తే రోదిస్తూ వెళ్లి మొదటగా తండ్రికి చెప్పేదట జస్‌జిత్. ఆయన వెంటనే వాటికి కట్టుకట్టడంతోపాటు అలా చేయడం ఎంత అవసరమో తనకి అర్థమయ్యేలా చేశాడు. తండ్రి చెప్పిన ఆ విషయాలే ఆ పసిమనసులో నాటుకుపోయాయి. తండ్రి స్ఫూర్తితో ఎనిమిదేళ్ల క్రితం ఢిల్లీలో ఇన్‌డిగ్రీ సంస్థని స్థాపించి వీధి కుక్కలకి ఆహారాన్ని అందించేది జస్‌జిత్. ఓ మంచి కారణం కోసం తను చేస్తున్న కృషిలో తను భాగమయ్యింది. అలాంటి భావాలు కల కొందరు సంస్థలో పనిచేసేందుకు ముందుకు రావడంతో ఏడాదిలోపు కుక్కల సంరక్షణకి ఒక పారా వెట్ బృందాన్ని తయారు చేసింది జస్‌జిత్. వివిధ పశు సంరక్షకశాలలకి శునకాలని తరలించడం ద్వారా అవి రేబిస్, డిస్టెంపర్, పార్వో, కణితెలు, అంటువ్యాధులకు చికిత్సనందించి మిగతా వాటికి పాకకుండా చేస్తోంది. ప్రత్యేక అంబులెన్స్‌లో 'ట్రీట్ ఆన్ స్ట్రీట్' పేరుతో వివిధ మార్గాల్లో పర్యటిస్తూ అత్యవసర సేవల్ని అందించడంలో 90 శాతం సఫలమైంది బృందం. 2011-2015 వరకు భారతీయ పశుసంరక్షక బోర్డు సభ్యురాలుగా పనిచేసిన జస్‌జిత్ నేతృత్వంలో శ్రీనగర్‌లో వీధికుక్కలకు తొలి స్టెరిలైజేషన్ యూనిట్ ప్రారంభించబడింది. తొలి రోజుల్లో జస్‌జిత్ ఇరుగు పొరుగు కుటుంబాల నుండి తీవ్ర పరిస్థితులని ఎదుర్కోవాల్సి వచ్చింది. కొందరు అక్కడి నుండి వెళ్లిపొమ్మంటూ ఇంటిపై రాళ్లు విసిరితే మరికొందరు కుక్కలను తీవ్రంగా కొట్టేవారు. ఇంకొందరు పోలీస్ కంప్లెయింట్ చేశారు. అలా ఒకప్పుడు ప్రతిఘటించినా తర్వాత ఆమెని అర్థం చేసుకుని ఇప్పుడు సాయపడుతున్నారు. వాటిని పెంచుకునేందుకు ముందుకొస్తున్నారు.

క్యారెట్ పచ్చడి

కావాల్సిన పదార్థాలు

క్యారెట్ ముక్కలు-2 కప్పులు
పచ్చిమిర్చి-2
మెంతి ఆకులు-1 కప్పు
శనగపప్పు-1టీ స్పూను
మిన పప్పు-1టీ స్పూను
జీలకర్ర-1 టీ స్పును
ఎండుమిర్చి-4
వెల్లుల్లి రెబ్బలు-4
ఉప్పు-తగినంత
నూనె-కొంచెం

తయారీ విధానం

ముందుగా బాణలిలో నూనె వేడిచేసి అందులో క్యారెట్ తురుము, పచ్చిమిర్చి వేసి పచ్చివాసన పోయేంత వరకూ వేగించి పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో మెంతి ఆకులను కూడా వేగించాలి. తర్వాత శనగపప్పు, మిన పప్పు, ఎండుమిర్చి, వెల్లుల్లి, జీలకర్ర దోరగా వేగించుకోవాలి. తర్వాత వీటన్నింటినీ కలిపి మిక్సీలో వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. తర్వాత దానిలో తాలింపు వేస్తే క్యారెట్ పచ్చడి రెడీ. ఈ పచ్చడి అన్నం, దోశెలలోకి బాగుంటుంది.

రుచి

బచ్చలికూర పచ్చడి

కావాల్సిన పదార్థాలు

బచ్చలికూర తరుగు-రెండు కప్పులు
చింతపండు-4 రెబ్బలు
ఎండుమిర్చి-4
మిన పప్పు-1టీ స్పూను
శెనగపప్పు-1టీ స్పూను
పచ్చిమిర్చి-2
ఉప్పు-రుచికి సరిపడా
ఆవాలు, జీలకర్ర, కరివేపాకు-తాలింపుకు సరిపడా

తయారీ విధానం

ముందుగా బచ్చలికూరను శుభ్రంగా కడిగి ఆరబెట్టుకోవాలి. ఆరిన తర్వాత తరిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత బాణలిలో నూనె వేడి చేసి ఎండుమిర్చి, మిన పప్పు, శెనగపప్పు వేసి దోరగా వేగించి పక్కన పెట్టుకోవాలి. ఆ బాణలిలోనే మరికాస్త నూనె పోసి కడిగి ఆరబెట్టుకున్న బచ్చలి కూరను తేమ లేకుండా కొద్దిసేపు మగ్గనివ్వాలి. తర్వాత బచ్చలికూర చల్లారాక అందులో వేగించి పెట్టుకున్న పోపు, చింతపండు గుజ్జు, ఉప్పు మిక్సీలో వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. తర్వాత సిద్ధమైన పచ్చడికి తాలింపు వేస్తే బచ్చలికూర పచ్చడి రెడీ.

బీట్‌రూట్ పచ్చడి

కావాల్సిన పదార్థాలు

బీట్‌రూట్-1(మీడియం సైజు)
కొబ్బరి తురుము-పావు కప్పు
పచ్చిమిర్చి-1
అల్లం తురుము-1టేబుల్ స్పూను
పెరుగు-ముప్పావు కప్పు
ఉప్పు-రుచికి తగినంత
కొత్తిమీర తరుగు-అలంకరణకు సరిపడా
నూనె-కొంచెం
ఆవాలు-పోపుకు సరిపడా
ఇంగువ-కొంచెం
కరివేపాకు-రెండు రెబ్బలు

తయారీ విధానం

ముందుగా బీట్‌రూట్ తొక్క తీసి, 4 పెద్ద ముక్కలుగా కట్ చేసి కుక్కర్లో కొంచెం నీళ్లు పోసి ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించాలి. తర్వాత కొబ్బరి తురుము, పచ్చిమిర్చి, అల్లం మూడింటినీ మిక్సీలో వేసి మెత్తగా పేస్ట్ చేసి పెట్టుకోవాలి. తర్వాత ఆవాలు, ఇంగువ, కరివేపాకుతో తాలింపు పెట్టి పక్కనుంచాలి. తర్వాత ఉడికిన బీట్‌రూట్ ముక్కల్ని సన్నగా తురిమి అందులో పెరుగు, ఉప్పు కలిపి సిద్ధం చేసుకున్న తాలింపు మిశ్రమంలో కలపాలి. తర్వాత దానిని కొత్తిమీర తరుగుతో అలంకరించాలి. ఈ పచ్చడిని బిర్యానీ రైస్, పరాటాలతో కలిపి తింటే చాలా బాగుంటుంది.



నేర్చుకుందాం

పిల్లలూ మీకు బొమ్మలు గీయడమంటే భలే ఇష్టం కదా. మీకోసం ఆర్టిస్ట్ అంకుల్ ముందుగా స్నో మ్యాన్ బొమ్మని గీసుంచాడు. దాన్ని గమనించి మీరూ ప్రయత్నించండి



రంగులు అద్దండి

అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. కప్ప బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.



భిన్నమైనదేది

ఇక్కడున్న గుర్రం ముఖాల్లో ఒకటి భిన్నంగా ఉంది. అదెక్కడుందో కనిపెట్టండి.



కనిపెట్టండి

గుడ్లగూబలు నివాసముంటున్న ఈ గుహలో మన ఇంట్లో వాడుకునే కొన్ని వస్తువులు దాగున్నాయి. పక్కనున్న బొమ్మల ఆధారంగా అవెక్కడున్నాయో కనిపెట్టి సున్నా చుట్టేయండి.



ఆకుతో బొమ్మ

సాహస బాలుడు సుమిత్

పిల్లలూ! మీకు సాహస బాలల పురస్కారం గురించి తెలుసా.....ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్యంగా సమస్యల నుండి బయటపడేందుకు కృషిచేసిన చిన్నారులని కేంద్ర ప్రభుత్వం సాహస బాలలుగా గుర్తించి అందించే అరుదైన పురస్కారమే ఇది. 2016 సంవత్సరానికిగాను ఈ ప్రతిభా పురస్కారాన్నిఅందుకున్న 25 మంది సాహస బాలల్లో ఒకడు సుమిత్ మామ్గైయిన్. ఉత్తరాఖండ్‌కి చెందిన సుమిత్ 2015లో బాగ్వరికల్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అప్పటికి తన వయసు 14 సంవత్సరాలు. ఇంతకీ సుమిత్ ఏం చేసాడనేగా మీ సందేహం.... ఉత్తరాఖండ్‌లోని మనోహర్‌పూర్ గ్రామంలో వున్న తమ పొలానికి అన్న రితేష్‌తో కలసి బైల్దేరాడు సుమిత్. పొలం వైపు నడుచుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో ఓ హఠాత్ పరిణామం చోటుచేసుకుంది. ఓ చిరుతపులి అమాంతం రితేష్‌పై పడి బలంగా లాక్కొని పోవడం గమనించాడు సుమిత్. కాపాడేందుకు ప్రయత్నించేలోపే రితేష్‌ని చిరుత గట్టిగా బంధించేయడంతో సుమిత్‌ని అక్కడి నుండి పారిపోయి ప్రాణాలు కాపాడుకోమంటూ కేకలుపెట్టాడు రితేష్. అయితే సుమిత్ మాత్రం భయపడి అక్కడి నుండి పారిపోలేదు. తన చేతిలోవున్న గొడ్డలిని చిరుత తోకపై విసిరాడు. తర్వాత చిరుతపై రాళ్లని విసురుతూ దాన్ని గాయపరిచాడు. సుమిత్ కురిపించిన రాళ్ల వర్షానికి రితేష్‌ని వదిలి అక్కడి నుండి



వెనుతిరుగింది ఆ చిరుతపులి. స్పృహ కోల్పోయిన సుమిత్‌ని జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లడంతో పాటు ప్రథమ చికిత్స కోసం వెంటనే 108కి ఫోన్ చేసి వారి సాయంతో డెహరాడున్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు సుమిత్. తన ప్రాణాలని సైతం లెక్కచేయకుండా ధైర్యవంతంగా చిరుత నుండి రితేష్‌ని కాపాడినందుకుగాను స్థానికులతో పాటు ఉత్తరాఖండ్ ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందుకున్నాడు 2016 సంవత్సరానికిగాను సాహసబాలుల జాబితాలో పేరు దక్కించుకుని గణతంత్ర దినోత్సవానికి ముందు భారత ప్రధాని చేతుల మీదుగా వెండి పతకం,50000.రూ పారితోషికం తోపాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు సుమిత్ అంతే కాదు ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్(ICCW) ఢిల్లీ సంస్థ సుమిత్ పేరున 1100.రూతో బ్యాంక్ ఎకౌంట్‌ని తెరిచి పాస్‌బుక్‌ని అతనికి అందించింది. వీటితోపాటు ప్రత్యేక బహుమతులుగా ప్రధాని, రాష్ట్రపతి నుండి రూ. 40000, రూ. 20000లను అందుకున్నాడు సుమిత్. ✦

పదవికాసం - 50

కూర్పు: రావెళ్ల

✿	1	2		✿	3	4		✿
5	✿		✿	6	✿		✿	✿
7		✿	8			✿	9	10
	✿	11	✿		✿	12	✿	
13				✿	14			
	✿		✿	15	✿		✿	
16		✿	17			✿	18	
✿	✿	19	✿		✿	20	✿	
✿	21			✿	22			✿

ఆధారాలు

అడ్డం

1. వాత *(3)*
3. చింత *(3)*
7. విశ్వాసం గల జంతువు *(2)*
8. రాత *(3)*
9. గుడారం *(2)*
13. దేవ గాయకుడు *(4)*
14. దట్టంగా పడే వర్షం *(4)*
16. అటునుంచి సౌఖ్యం *(2)*
17. ఉల్లి గడ్డ *(3)*
18. ఒక పండు *(2)*
21. పత్రం *(3)*
22. ప్రవర్తన *(3)*

నిలువు

2. అనురాగం *(2)*
4. లక్ష్యం *(2)*
5. నిప్పు పుట్టించేరాయి *(6)*
6. రీతి *(3)*
10. రాలిపోయిన పువ్వు *(6)*
11. అప్పు *(3)*
12. కత్తి *(3)*
15. ఉపాధ్యాయుడు *(3)*
19. త్యాగం చేసేవాడు *(2)*
20. తొడిమ *(2)*

సుడోకు

1	7	2	5	8	3	6	9	4
3	8	4	2	9	6	5	7	1
9	6	5	1	4	7	8	2	3
4	5	3	8	6	2	7	1	9
6	9	8	7	3	1	2	4	5
2	1	7	9	5	4	3	6	8
5	2	1	4	7	8	9	3	6
7	3	9	6	1	5	4	8	2
8	4	6	3	2	9	1	5	7

1		5	9		6			
2	4		7					
				1	2	3		5
3	2				7			
7				5		6		
	8		4	6		7		3
	5		3		4		6	7
9	6					8		

గతవారం జవాబులు

1 జ	✿	2 జా	3 గు	✿	4 ఆ	ణి	✿	5 గు
6 లం	7 క	✿	ళి	✿	మ	✿	8 వా	వ్వ
✿	9 కా	10 ను	క	✿	11 ని	12 వా	సం	✿
13 ధీ	✿	సి	✿	14 చి	✿	న	✿	15 కా
16 రు	బ్బు	✿	17 ప	త్రి	క	✿	18 రూ	లు
డు	✿	19 భా	✿	క	✿	20 త	✿	వ
✿	21 సు	మా	22 రు	✿	23 ద	లా	24 రి	✿
25 నె	త్తి	✿	మా	✿	వ	✿	26 క్ష	య
య్యం	✿	28 బో	లు	✿	29 నం	గి	✿	జ్ఞం

ప్రేమ దీవులు



తవారువా దీవి, ఫిజీ

మేక్ పీస్ దీవి, ఆస్ట్రేలియా



కోరాజోన్ దీవి, అర్జెంటినా

తుపాయ్ దీవి, ఫ్రెంచ్ పాలినేషియా

హార్టర్ దీవి, అమెరికా

ప్రేమ కళ్లతో చూస్తే ప్రకృతి కూడా హృదయాకారంలో మనసును తాకుతుంది. అందుకే కవులు అనేక కల్పనలతో ఊహలతో ప్రేమ సాహిత్యాన్ని ప్రకృతిని జత కట్టేస్తుంటారు. మబ్బులతో ప్రేయసికి ప్రేమ లేఖల్ని రాసేస్తుంటారు. ఇలాంటి ఊహలు, కల్పనలు, సింబాలిక్ 'లవ్ ఐ' అక్కర లేకుండానే ప్రకృతి లవ్ సింబల్‌ను ప్రకటించేస్తుంటుంది. అది కూడా చాలా పెద్ద మనసు చేసుకుని. అయితే వీటిని ఆకాశంలోంచి చూసి ప్రేమించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి హృదయాకారంలో కనిపించే సముద్ర దీవులు, పర్వత సరస్సులను చూడండి. వీటిని పైనుంచి ఫొటోలు తీస్తే ఇలా కనిపిస్తాయి. మేఘాలలో తేలిపోతూ చూడటమెలానా అంటే ప్రేమికుడికి, భావకుడికి రెక్కలతో పనేముంటుంది.. చెప్పండి!



జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్

1-1-782/బి/5, పార్క్ ఎదురుగా, కెనరా బ్యాంక్ దగ్గర, గాంధీనగర్, హైదరాబాద్-080
ఆంధ్ర ఫోన్ నెంబర్లు : 9440797807, 9440797850, 9440797840
తెలంగాణ ఫోన్ నెంబర్లు : 9440797846, 9440797816, 9440797825
టోల్ ఫ్రీ : 18005997899, ఈ మెయిల్ : jainhyderabad@jains.com

ఊరి చిత్రం



పూదోటల్లో దాక్కునే ఊళ్లుంటాయి. ప్రతి ఇంట కుసుమం విచ్చుకునే గ్రామాలుంటాయి. ఇదీ పూలనిష్టపడే ఊరే. ఇక్కడ పూలు... చిత్రాల్లో ప్రతి గడపా, గోడా, చావిడి, పొలం గట్టు మీద చెట్టుపై రంగురంగుల్లో కళకళ లాడుతుంటాయి. అందుకే ఈ ఊరికి 'పెయింటెడ్ విలేజ్' అని పేరొచ్చింది. పోలెండ్‌లో రెండో పెద్ద నగరం క్రాకోకు చాలా దగ్గరలో ఉంటుందీ ఊరు జాలీపీ. ఎప్పుడో 1800ల్లో ఎవరో ఈ గ్రామవాసి తనింటి పొగచూరిన చిమ్నీకి అందమైన పూల పెయింటింగ్ వేసి సరిదిద్దే ప్రయత్నం చేశారట. ఆ కాలంలో చాలా ఇళ్లకు పొగ మరకల సమస్య ఉండేది. ఇలా వాటిని ఫ్లోరల్ పెయింటింగ్‌తో కప్పేయడం బాగుందని అందరూ ఫాలో అయిపోయారు. అలా వంటింటి పైకప్పు నుంచి గోడలకు తర్వాత లివింగ్ రూమ్‌లోకి ఆ తర్వాత ఇంటి వెలుపలి గోడలకు తర్వాత పొలం, రహదారులు అంతటికీ పాకిపోయింది. రెండో ప్రపంచ యుద్ధ గాయాల నుంచి తేరుకోడానికి గ్రామానికి పూర్వపు కళ తేవడానికి 1946 నుంచి 'మాల్లోనా చాటా' అనే చిత్రాల్ని వేసే సంప్రదాయాన్ని, పోటీని నిర్వహిస్తున్నారు. అలా ఓ ప్రత్యేకమైన వేడుకలా గుర్తింపు పొంది పర్యాట కుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇది అదనపు ఆదాయం, గౌరవంగా మారింది ఆ ఊరోళ్లకి.



Check List

Book Number	KNSR02B156	**Date**	03/09/22
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	No		
Missing Pages	NO		
Prepared By	Mouni	**Cutting By**	Mouni
Scanned By	prashya	**Pages**	29